261

# కమ్యూనిస్టు సర్క్యులర్లు: వ్యతిరేకుల పచ్చిఅబద్ధాలు

261/1945
P.No 53
S.No 16

7-FEB 1945
MADRAS

★

చంద్ర రాజేశ్వరరావు

★

మూడణాలు

986/27888

ప్రజాశక్తి కార్యాలయం,
బెజవాడ.

# కమ్యూనిస్టు సర్క్యులర్లు :
# వ్యతిరేకుల పచ్చిఅబద్ధాలు

7-FEB 1945
MADRAS

•

చంద్ర రాజేశ్వరరావు

986

•

మూడణాలు

ప్రజాశక్తి కార్యాలయం.
బెజవాడ.

# ఉపోద్ఘాతం

ఈపుస్తకం రెండవకూర్పు జరుగుతూ ఉన్నప్పుడు "కాంగ్రెసుపై కమ్యూనిస్టుల కుట్ర" అనే పేరుతో భూపతి కోటేశ్వరరావు, రామ కుమారవర్మలు ఒక పుస్తకాన్ని ప్రకటించారు. దానిలో కమ్యూనిస్టు సర్క్యులర్లకు పెడర్థాలు ఇస్తూ, మరి ఒకటి రెండు సర్క్యులర్లు ఉదహరించారు. కమ్యూనిస్టుపార్టీ ఇతరసంఘాల పేరుతో డబ్బు వసూలుచేసి పార్టీకి వినియోగిస్తుందని ఆంధ్రపత్రికలో ప్రకటించారు. దానికి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఈ క్రిందివిధంగా జవాబుపంపాడు. కాని, అది ప్రకటింపబడలేదు.

"21వ తేదీ 'ఆంధ్రపత్రిక'లో రైతుసంఘాలపేరుతో కమ్యూనిస్టు పార్టీకి డబ్బు వసూలుచేయవలసినదని పార్టీసభ్యులకు సర్క్యులరుపంపినట్లు, సర్క్యులరులోని కొన్నివాక్యాలను ఉదహరిస్తూ ఏలూరు విలేఖరివ్రాశాడు. కమ్యూనిస్టుసర్క్యులర్లకు పెడర్థాలుతీసి, కమ్యూనిస్టు వ్యతిరేకప్రచారం చేయడంలో యిది మరొక ఉదాహరణ. రైతుసంఘాలలోను, ఇతర ప్రజా సంఘాలలోను పనిచేసే పార్టీసభ్యులు, పార్టీకోసం డబ్బు వసూలుచేస్తే, ప్రజాసంఘాల విషయమేమిటని అడిగారు. ఒకేవ్యక్తినుండి పార్టీకి, ప్రజా సంఘాలకు డబ్బు వెంటవెంటనే వసూలుచేయడం కష్టమని చెప్పారు, వారిప్రశ్నలకు, సందేహాలకు జవాబుచెప్పుచూ పార్టీ బలంగాఉన్న గ్రామాలలో పార్టీకి ప్రధానంగా వసూలుచేయమని, ఇతర గ్రామాలలో రైతు సంఘాలకు వసూలుచేయమని పార్టీ సర్క్యులరులో వివరించబడింది. సర్క్యులరు ఉద్దేశం ఇదేనని చెప్పడానికి, పార్టీకిఇచ్చే గట్టి సానుభూతి పరులనుండికూడ కొంత రైతుసంఘానికి ఇప్పించాలనడమే తార్కాణం. పార్టీకి వసూలుచేసేడబ్బంతా, ఏగ్రామంలో వసూలుచేసినా, కమ్యూనిస్టు పార్టీకని స్పష్టంగా ప్రజలకు చెప్పే వసూలుచేస్తాంగాని మరొక సంఘం పేరుతో ఎప్పుడూ వసూలుచేయం. రైతుసంఘంపేరుతో వసూలుచేసిన ప్రతి దమ్మిడీ రైతుసంఘానికి పార్టీసభ్యులు చేర్చుతారు. దాని ఆదాయ వ్యయాలను వివరాలతో సహా రైతుసంఘా లుంచుతాయి. వానిని ప్రజా సామాన్యానికి రైతుసంఘాలు తెలియజేస్తూ ఉంటాయి. అందుచే రైతు సంఘంపేరుతో కమ్యూనిస్టుపార్టీకి వసూలుచేస్తున్నారనే తప్పుడు ప్రచారాన్ని ప్రజలు అరికట్టవలసిందిగా కోరుతున్నాం."

కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేకులు పార్టీపై ప్రజలలో దురభిప్రాయాలు గల్గించడానికి "పార్టీనిర్మాణం" అనే పుస్తకంనుండి ఎక్కువ ఉదాహరణ లిచ్చారు. ఈ పుస్తకాన్ని ప్రజలే చదివి పార్టీచేసే పని, దాని నిర్మాణపద్ధతులు ప్రజలను, కాంగ్రెసును బలపరచేది లేనిది తెలుసుకొనగోరుతున్నాం. ఆపుస్తకం ప్రజాశక్తి బుక్‌షాపులన్నిటిలోను అమ్ముతారు.

# కమ్యూనిస్టు సర్క్యులర్లు: వ్యతిరేకుల పచ్చి అబద్ధాలు

కమ్యూనిస్టుపార్టీయొక్క రహస్య సర్క్యులర్లు అంటూ అనేక పచ్చి అబద్ధాలు 'జమీనురైతు' పత్రికలో ప్రకటింపబడుతూ వచ్చాయి. కమ్యూనిస్టు వ్యతిరేకులు వాటిని భుజానవేసుకొని, కమ్యూనిస్టుపార్టీమీద ప్రజల్లోనూ, కాంగ్రెసు వాదులలోనూ అపోహలను కల్పించ ప్రయత్నించుతున్నారు.

చాటుగా ఒకటి, బహిరంగంగా ప్రజలలో ఒకటి చెప్పడం అంటూ కమ్యూనిస్టుపార్టీకిలేదు. ఎందువల్లనంటే కమ్యూనిస్టుపార్టీ ప్రజాసంస్థ. ఏప్రజాసంస్థగూడ ప్రజలలో అబద్ధాలు ప్రచారంచేస్తూ, అభివృద్ధి చెందలేదు. ప్రజాసేవచేయలేదు. అబద్ధాలు కొంతకాలం దాయవచ్చుగాని, ఎల్లకాలం దాయడం అసంభవం. ప్రజలకు ఎప్పుడో ఒకప్పుడు నిజం తెలుస్తుంది. కమ్యూనిస్టుపార్టీ ఇంతగా అభివృద్ధి చెందడమే, కమ్యూనిస్టుపార్టీ చాటుగా ఒకటి, బహిరంగంగా మరొకటి చెప్పడం లేదనడానికి నిదర్శనం. ఈకమ్యూనిస్టు వ్యతిరేకులు అబద్ధాలద్వారా నిర్మించుదామనుకున్న మేడలు, హిట్లరు అబద్ధాలకోటవలెనే కూలిపోతాయి. కమ్యూనిస్టుపార్టీ పత్రికలలో వ్రాసేదానికి, పార్టీసభ్యులకు పంపే సర్క్యులర్లకు మధ్య వైరుధ్యమేమీ ఉండదు. పత్రికలలో ప్రజలకు ప్రపంచరాజకీయాలు, భారత రాజకీయాలు, ఇతర ప్రజాసమస్యలనుగూర్చి అర్థమయ్యేలాగున వ్రాయబడుతుంది. సర్క్యులర్లలో పార్టీసభ్యులు ఒక సమస్యమీద ఏవిధంగా పనిచెయ్యాలో సూచన లివ్వబడతాయి. పార్టీ రహస్యంగా ఉన్న కాలంలో పార్టీపత్రికలు, సర్క్యులర్లు రహస్యంగా అచ్చువేసి, రహస్యంగా పంచాలసివచ్చేది. అప్పుడుగూడ ఆరహస్యం సామ్రాజ్యవాద ప్రభుత్వయంత్రానికి, డబ్బుకు కక్కుర్తిపడేవారి ఏజంట్ల వరకు మాత్రమే. ప్రజలకు మాత్రంగాదు. మాపార్టీ ప్రజలయొక్క సహాయంచేతనే రహస్యజీవితాన్ని విజయవంతంగా కొనసాగించగలిగింది. మాపార్టీ నాయకులను, మారహస్యఆఫీసులను కంటికిరెప్పవలె ప్రజలు కాపాడారు. ప్రభుత్వం డబ్బు ఆశ చూపెట్టినా, ఏకొద్దిమంది తుచ్ఛులో తప్ప, సామాన్యప్రజలు ఎవ్వరూ ఆశపడలేదు. 1942 జూనులో పార్టీమీద నిషేధం తొలగినప్పటినుండి, 'ప్రజాశక్తి' సర్క్యులర్లు బహిరంగంగానే అచ్చువేయబడుతూ ఉన్నవి. పోస్టుద్వారానే పంపబడుతున్నవి.

కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారమే వృత్తిగా బెట్టుకొన్న ఈ ప్రజావిరోధుల వలె, చాటున ఒకటి బయట ఒకటిచెప్పటమనేది మాలోలేదు. ఒకఅబద్ధంవాగి అది బయటపడితే, వీరివలె మాకు సంబంధంలేదని ఎవరో ఒకరిని బలివేయడం మాపార్టీలో అసలేలేదు. మాలో ఏఒక్కరు తప్పుజేసినా, ఆతప్పును అంగీక

సాగిపోతాం. పార్టీలో ఎల్లప్పుడూ ఆత్మవిమర్శన
రించి సవరించుకొని, ముందుకు సాగిపోతాం. పార్టీసభ్యుల లోపాలను పోగొట్టుతూ, వారిని ప్రజాసేవలో
సాగించుకుంటూ, పార్టీసభ్యుల లోపాలను పోగొట్టుతూ,
పదును పెట్టుతూ, స్వాతంత్ర్య యోధులుగా పార్టీ తయారుచేస్తుంది.

ఈ కమ్యూనిస్టు వ్యతిరేకులు కమ్యూనిస్టుపార్టీమీద అబద్ధప్రచారంసాగిస్తూ,
దేశాన్ని, ప్రజలను ఎదుర్కొన్న క్లిష్టసమస్యలను మరుగుపరచ జూస్తున్నారు.
ఈ కుటిలప్రయత్నాలు మమ్మలను దేశసేవనుంచి మరల్చి, పెడమార్గాన పెట్ట
లేవు. కాగితంకరువుగా ఉన్న ఈరోజులలో, ప్రజాసమస్యల కుపయోగించాలసిన
స్థలాన్ని వీరి అబద్ధాల కన్నిటికి సమాధానాలు వ్రాయడంలో వినియోగించడం
మా ఉద్దేశంగాదు. నిజం తెసుకోడానికి ఏబాధ్యతగలవ్యక్తి పార్టీ ఆఫీసులకు
వచ్చినా, ఆసర్క్యులర్లు మేము చూపించడానికి సిద్ధంగా ఉన్నాం.

మా సర్క్యులర్లలో కొన్ని భాగాలను సందర్భరహితంగా చీల్చి, వాటిలో కొన్ని వాక్యాలు, మాటలు తీసివేసి, మరికొన్ని లేనివాటిని కలిపి, వికృతంచేసి, ఈ కమ్యూనిస్టు వ్యతిరేకులు ప్రకటించారు. కొన్ని అసలు మాసర్క్యులర్లలోగాని పత్రికలలోగాని లేనివి ప్రకటించారు. మచ్చుకు కొన్ని చూపుతాము.

## అబద్ధం నెం. 1

# మ ద్య పా న ని షే ధం

13-10-44 వ తేదీ జమీన్‌రైతులో "కాంగ్రెసు-లీగు ఐక్యత కమ్యూనిస్టుల మతమా" అనే శీర్షికక్రింద ఈవిధంగా రామకుమారవర్మచే వ్రాయబడింది :

"మద్యపాన నిషేధాన్ని తొలగించినందుకు రాజగోపాలాచారి గారు ముస్లింలీగు - కాంగ్రెసువాదులను, ఇతరులను సమీకరించి గొప్ప ఆందోళనచేశాడు. ప్రోహిబిషను కమిటీని ఏర్పాటుచేశాడు. మద్రాసులోని వాణిజ్యసంస్థలన్నీ పూర్తిగా తోడ్పడ్డాయి. దీనిమీద కమ్యూనిస్టుపార్టీ సహించలేక, కాంగ్రెసు పలుకుబడి హెచ్చుతుం దని గ్రహించి తన సభ్యులను హెచ్చరిస్తూ పార్టీసభ్యులకు రహస్య సర్క్యులర్ జారీచేసింది. ఆసర్క్యులర్ 22-10-43 న బెజవాడ నుండి జారీచేయబడింది. 'పొలిటికల్‌సర్క్యులర్ నెం. 22 పార్టీ సభ్యులకు మాత్రమే' అను దానినుండి గ్రహించిన విషయాలు :-

'మద్యపాననిషేధం ప్రజలందరినీ కదిపే సమస్యకాదు. దీనిమీద కాంగ్రెసువాదులు, ముస్లింలీగువారు, మద్రాసు వాణిజ్యసంస్థలు మొదలైన బూర్జువాసంస్థలన్నీ యీ సమస్యను తీసుకొని పనిచే



స్తున్నాయి. కల్లుపాకల పికిటింగు. నిరసనసభలు, ఊరేగింపులు జరుపరాదు. అటువంటి కాంగ్రెసుమీటింగులు జరుగనీయకుండా చెడగొట్టాలి.' అంటే దీని అర్థమేమి? కాంగ్రెసువారితో తమ పార్టీవారు కలసి పనిచేయకూడదని స్పష్టంగా తమలో తాము ప్రచారం చేసుకున్నారు. అంతేగాక పైహంశాన్నిబట్టి ముస్లింలీగ్, కాంగ్రెసు ఇతరులు కలిసి పనిచేస్తున్నారనే దుగ్ధ వీళ్ళకు కంటక ప్రాయమై పోయింది. కాంగ్రెసు ఆధిక్యతను చంపాలని వీళ్ళ వుద్దేశమైనట్లు స్పష్టపడుతోంది"

మద్యపాననిషేధాన్ని గూర్చి మాపార్టీ సర్క్యులరు పూర్తిగా ఈక్రింద ఈయబడుతోంది :-

"మద్రాసుప్రభుత్వం కాంగ్రెసుమంత్రివర్గం చిత్తూరు, కడప, సేలం, ఉత్తర ఆర్కాడు జిల్లాలో పెట్టిన మద్యపాన నిషేధాన్ని రద్దుచేసింది. రద్దుచేయడానికి ప్రభుత్వంచెప్పిన కుంటి సమాధానాలను బట్టబయలుజేస్తూ, అసలుకారణాలనుగురించి ప్రజాశక్తిలో వ్రాయబడిన సంపాదకీయాన్ని మీరు చదివేవుంటారు. 'సి' క్లాసు ఖైదీలకు మజ్జిగను తీసివేసింది. ఈవిధంగా ప్రభుత్వం వరుసగా కాంగ్రెసు మంత్రివర్గం చేసిన మంచిపనులన్నిటినీ తల్లక్రిందులు చేస్తోంది.

"దీనిమీద రాజగోపాలాచారిగారు ఆందోళనలేవదీసి, ముస్లింలీగ్లగను, కాంగ్రెసువాదులనూ, ఇతరులనూ, సమీకరించి, ప్రొహిబిషను కమిటీని యేర్పరచాడు. ఆంధ్రదేశంలో కాంగ్రెసువాదులలో కదలికయేలేదు. ఉద్యమం జోరుగా సాగుతోంది. ప్రభుత్వం కల్లుదుకాణాల పికిటింగును, కాంగ్రెసు కార్యక్రమాన్ని ప్రోత్సహించేమీటింగులను, ఊరేగింపులనూ నిషేధించింది. కాంగ్రెసుమీటింగులు ఊరేగింపులు అనే పేరుతో ప్రొహిబిషను ప్రచారాన్ని అరికట్టడానికి ప్రభుత్వం చూస్తోంది.

"మనవైఖరి : ఇట్టి పరిస్థితులలో మనమేమిచెయ్యాలి? మన ప్రధాన కర్తవ్యాలు ఆహారసమస్యాపరిష్కారం, అధికోత్పత్తిమీద ప్రజాఐక్యతను సాధించడం. ఈఐక్యతద్వారా కాంగ్రెసునాయకులను విడుదలచేయించడం. వీటిని మనంమాని, ప్రొహిబిషను దుమారంలోపడి కొట్టుకుపోకూడదు. జాతీయైక్యతద్వారా జాతీయప్రభుత్వాన్ని, రాష్ట్రాలలో సంయుక్త ప్రజా మంత్రివర్గాలను సాధించలేకపోబట్టే ప్రభుత్వం కాంగ్రెసు మంత్రివర్గంచేసిన మంచిపనులను తల్లక్రిందులుచేస్తూంది. ప్రజా ఐక్యత, వివిధపార్టీలమధ్య ఐక్యత రావాలంటేనూ, ప్రస్తుతం 40 కోట్లప్రజల నెదుర్కొన్న తిండి సమస్యను పరిష్కరించడానికి ప్రజలను ఐక్యపరచాలి. అధికాహారోత్పత్తికి, అధికోత్పత్తికి ప్రజలను సమీకరించాలి. ఆసమస్యమీద ప్రజలంచయూ

ముందుకువస్తారు. మద్యపాన నిషేధం ప్రజలందరినీ కదిపే సమస్యగాదు. కనుక పై సమస్యలమీద కేంద్రీకరించుదాం.’ (ప్రొహిబిషను సమస్యమీద సత్యాగ్రహం హానికరమని చెప్పాలి) అని కాంగ్రెసు - లీగు ఇతర ప్రముఖ లతో వాదించాలి. ఈవిధంగా కాంగ్రెసు - లీగు వాదులను ప్రధానసమస్యల పరిష్కారానికి సమీకరించాలి.

“ప్రస్తుతం మద్రాసులోని వాణిజ్యసంస్థలు మొదలైన బూర్జువాసంస్థలన్నీ ప్రభుత్వచర్యను ఖండిస్తూ తీర్మానాలు ప్యాసుచేసినాయి. మద్రాసు, తమిళ నాడు కాంగ్రెసువాదులు, లీగువారు అంతా యీ సమస్యను తీసుకుని పని చేస్తున్నారు. ఆంధ్రరాష్ట్రంలో కాంగ్రెసువాదులు కదులుతారేమో తెలియదు. ఏది యెట్లున్నా ప్రజలదృష్టి ప్రధానసమస్యలనుండి, ప్రొహిబిషనువైపు మరలనీయరాదు. కాంగ్రెసువాదులు అట్టిప్రయత్నాలు చేయవచ్చును. ఇలా జేస్తే చివరకు కల్లుపాకల పికిటింగు, మీటింగులు, ఊరేగింపుల నిషేధ ధిక్కారణ, సత్యాగ్రహంలోకి మారుతుంది. కనుక మనం ప్రజలముందు ప్రధాన సమస్యలను పెట్టి పనిచెయ్యాలి. ప్రజాప్రభుత్వం లేకపోయినందు వలన నిరంకుశోద్యోగివర్గం ఎలా కాంగ్రెసు మంత్రివర్గ కృషిని మట్టిపాలు చేస్తుందోచెబుతూ, అటువంటి ప్రజామంత్రివర్గస్థాపనకు, ఆహారం, అధికోత్పత్తి మొదలైన సమస్యలమీద జాతీయైక్యత నిర్మించాలని చెప్పాలి.

“మన కార్యక్రమం: (1) కాంగ్రెసు లీగు వాదులతో పైజెప్పిన విధంగా వాదించి, ఆహారసమస్య, అధికాహారోత్పత్తికి తీసుకురావాలి.

(2) కల్లుపాకల పికిటింగు, ప్రభుత్వ ఆర్డరును ఖండించడానికి ప్రత్యేక మీటింగులు; ఊరేగింపులుజరపరాదు. పోరాటవాదులు, పంచమాంగదళం వారు అటువంటివి సాగించకుండా ముందే తగు జాగ్రత్త తీసుకోవాలి.

(3) ప్రజాసంస్థల కార్యవర్గాలు, సాధారణ సమావేశాలలోను, ఇతర పనులకోసం యేర్పరుపబడిన మీటింగులలోనూ, ప్రొహిబిషనును, ‘సి’ క్లాసు ఖైదీలకు మజ్జిగను రద్దుచేస్తూ జారీచేసిన ఆర్డర్లను ఉపసంహరించు కోమని ప్రభుత్వాన్ని కోరుతూ, తీర్మానాలుచేసి పంపాలి. అంతేగాని దీన్ని ఒక ప్రత్యేక ఉద్యమంగా నడుపగూడదు.

(4) ఇదివరకు ప్రొహిబిషను అమలు జరుపబడిన చిత్తూరు - కడప జిల్లాలలో ప్రజలు త్రాగవద్దని కరపత్రాలు వేయవచ్చును. స్టేటుమెంట్లు యిప్పించవచ్చును. అంతేగాని సత్యాగ్రహంలోకి ప్రజలను దింపకుండా చూడాలి.

క్షామం, అధికాహారోత్పత్తి, అధికోత్పత్తి మొదలైన ముఖ్యసమస్యల మీద ప్రజలుముందుకువస్తారు. మద్యపాన నిషేధం ప్రజలందరినీ కదిపే సమస్యకాదు. కనుక పైసమస్యలమీద కేంద్రీకరించుదాం.”



అని సర్క్యులరులో వ్రాయబడింది. అదంతా ఒకటే భావం. మద్యపాన నిషేధంతో అధికోత్పత్తి, క్షామం మొదలైనవాటిని పోల్చబడింది. ఆపోలికనుండి మద్యపాననిషేధాన్ని వేరుచేసేటప్పటికి అసలు మద్యపాననిషేధానికే వ్యతిరేకమనే భావం వచ్చింది. పైవాక్యం తర్వాత కొన్నివాక్యాలు ఎగురగొట్టబడ్డాయి.

“ప్రస్తుతం మద్రాసులోని వాణిజ్యసంస్థలు మొదలైన బూర్జువాసంస్థలన్నీ ప్రభుత్వచర్యలనుఖండించుతూ తీర్మానాలు ప్యాసుచేసినాయి. మద్రాసు తమిళనాడు కాంగ్రెసువాదులు, లీగువారు - అంతా యీసమస్యను తీసుకు పనిచేస్తున్నారు.”

అని సర్క్యులరులో ఉంటే

“దీనిమీద కాంగ్రెసువారు, ముస్లిములీగువారు, మద్రాసు వాణిజ్యసంస్థ మొదలైన బూర్జువాసంస్థలన్నీ ఈసమస్యను తీసుకొని పనిచేస్తున్నాయి”

అని మార్చివేయబడింది. ఇదిగో చూచారా! కాంగ్రెసునుగూడ బూర్జువా సంస్థ అన్నారు అని చెప్పడానికి, వాణిజ్యసంస్థలు అనేదానికి ముందు “కాంగ్రెసు వారు, ముస్లింలీగువారు” అనే పదాలను పెట్టాడు.

“కల్లుపాకల పికిటింగు, ప్రభుత్వ ఆర్డరును ఖండించడానికి ప్రత్యేక మీటింగులు, ఊరేగింపులు. జరపరాదు. పోరాటవాదులు, పంచమాంగదళంవారు అటువంటివి సాగించకుండా ముందే తగుజాగ్రత్త తీసుకోవాలి”అని సర్క్యులరులో ఉంటే, “కల్లుపాకల పికిటింగు, నిరసనసభలు. ఊరేగింపులు, జరపరాదు. అటువంటి కాంగ్రెసుమీటింగులు జరుగనీయకుండా చెడగొట్టాలి” అని వికృతం చేయబడింది. ప్రభుత్వ “ఆర్డరును ఖండించడానికి ప్రత్యేక” అనే పదాలు తీసివేయడం వల్ల అసలు మీటింగులు, ఊరేగింపులు జరుపరాదన్నామనే భావం వచ్చింది. ప్రభుత్వం కల్లుపాకల పికిటింగు, వాటికి సంబంధించిన సభలను, ఊరేగింపులను నిషేధించింది. ఈ నిషేధాన్ని ధిక్కరించుతూ అసలు ప్రజలను పీల్చిపిప్పిచేస్తున్న కరువు సమస్యను మరుగు పరచవద్దన్నాం. రేషనింగును జయప్రదం చేయడం, అధికాహారోత్పత్తిని సాగించడం మొదలైన ఎన్నో సమస్యలను తీసుకు పనిచేస్తూ ప్రజాసేవజేసి, దేశాన్ని కాపాడమన్నాం. ప్రభుత్వ నిషేధాలను ధిక్కరించుతూ జైళ్ళకు పోవడమే పనిగా పెట్టుకోవద్దన్నాము. సామాన్య మీటింగులలో ప్రభుత్వ ఆజ్ఞను ఖండించమని చెప్పాంగూడా. ఆ సర్క్యులరులోనే “ప్రజాసంస్థల కార్య వర్గాలు సాధారణ సమావేశాలలోనూ, ఇతరపనులకు ఏర్పరుపబడిన మీటింగుల లోనూ, ప్రొహిబిషనును ‘సి’ క్లాసు ఖైదీల మజ్జిగను రద్దుచేస్తూ జారీచేసిన ఆర్డర్లను ఉపసంహరించుకోమని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలుచేసి పంపాలి” అని వ్రాయబడింది. దీన్ని రామకుమారవర్మ వదలివేయడం దేనికి?

అంతేగాదు. "పోరాటవాదులు పంచమాంగదళంవారు అటువంటివి సాగించకుండా ముందే జాగ్రత్తపడాలి" అనేది వదలివేసి, "కాంగ్రెసు మీటింగులను చెడగొట్టమని" అన్నామని వ్రాశాడు.

కాంగ్రెసువాదులను ప్రభుత్వ ఆర్డరుకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఆరంభించి మరొక ఆగస్టు 9 చేయవద్దని నచ్చజెప్పమని చెప్పామేగాని, కంచుకాగడా పెట్టి వెదకినా కాంగ్రెసు మీటింగులు చెడగొట్టమని ఎక్కడాలేదే!

అగస్టు అరాజక అల్లర్లను కాంగ్రెసు ఉద్యమమని విధ్వంసకకార్యాలను రెచ్చగొట్టిన, ఆహారకరువునుఉపయోగించి దోపిడీలకు రెచ్చగొట్టిన, రామకుమారవర్మలాంటి ప్రజావిరోధులు మరొకసారి అల్లర్లను రెచ్చగొట్టడానికి అవకాశం కలుగనీయవద్దని మాత్రమే అన్నాం.

ప్రభుత్వపు మద్యపాన నిషేధాజ్ఞకు విరుద్ధంగా రామకుమారవర్మ వగైరాలు పత్రికలలో మాత్రమే అరుస్తున్నారు! కమ్యూనిస్టుపార్టీ వ్యవసాయకూలీ - రైతు ఉద్యమాలద్వారా కూలీలలో త్రాగుడును ప్రాక్టికలుగా అరికడుతోంది. యువజన సంఘాలద్వారా యువకులలో త్రాగుడు, జూదం మొదలైన దుర్వ్యసనాలను అరికడుతోంది. వారిని ఆటపాటల్లోకి మరల్చి, దేశసేవకులనుగా కమ్యూనిస్టులు తయారుచేస్తున్నారు. కమ్యూనిస్టుల కార్యక్రమానికి అడ్డు తగలడానికి, మీటింగులను చెడగొట్టడానికి, కొన్నిచోట్ల రామకుమారవర్మ ముఠావారు త్రాగుబోతులను గూడ ఉపయోగించుతూ, పరోక్షంగా మద్యపానాన్ని ప్రోత్సహిస్తున్నారు గూడా!

రామకుమారవర్మ మహాశయా! ఎక్కడనుంచి నేర్చుకున్నావయ్యా ఈ వక్రబుద్ధి! గాంధీజీ ఉపన్యాసాలు, వ్యాసాలనుండి సందర్భరహితంగా వాక్యాలు, మాటలు తీసుకొని, వాటికి విపరీత వ్యాఖ్యానాలుచేసిన ప్రభుత్వ హోముడిపార్టుమెంటు కార్యదర్శి టాటెన్‌హామువద్ద శుశ్రూష చేశావా?

"ముస్లిములీగు, కాంగ్రెసు, ఇతరులా కలిసి పనిచేస్తున్నారనే దుగ్ధ వీళ్ళకు కంటకప్రాయమైపోయింది" అని రామకుమారవర్మ మహాశయుడు మొసలి కన్నీళ్ళు కార్చుతున్నాడు.

ముస్లిములీగు, కాంగ్రెసు కలిసిపనిచేస్తున్నాయంటే దుగ్ధ, "కాంగ్రెసులీగులు కలవాలి. అప్పుడుగాని దేశానికి ముక్తిలేదు" అని ఎంతోకాలంనుండి ఘోషించుతున్న కమ్యూనిస్టులకా? లేక జిన్నాసాహెబు సామ్రాజ్యవాదబంటు; ముస్లిములీగు సామ్రాజ్యవాద అనుకూలసంస్థ; బ్రిటిషుప్రభుత్వం ఈదేశంలో ఉండగా కాంగ్రెసుకు లీగుకు రాజీకుదరదు అని ప్రచారంచేస్తూ, గాంధీజీ రాజాజీ సూచనలను అంగీకరించగానే గ్రుడ్లనీళ్ళు గ్రుడ్ల కుక్కుకుంటూ, జిన్నాను బట్టబయలు చేయడానికి రాజకీయ ఎత్తుగానే ఈసూచన గాంధీజీ అంగీకరించాడుగాని, మరేమీగాదనీ; గాంధీ-జిన్నా సంభాషణలు విఫలమయిన తర్వాత మేము చెప్పింది నిజమయింది చూచావా! అని అరుస్తున్న రామకుమారవర్మ, జమీనురైతు ముఠావారికా కాంగ్రెసు లీగులు కలిసిపనిచేస్తున్నాయనే "దుగ్ధ"?, ఇది ప్రజలెల్లరకూ విదితమే.



## అబద్ధం నెం. 2

"మరియూ కాంగ్రెసు గాంధీజీపట్ల కమ్యూనిస్టుపార్టీవైఖరి తెల్పుచూ, 1943 ఫిబ్రవరిలో గాంధీజీ నిరసనవ్రత సందర్భంలో గాంధీజీస్థితి ప్రమాదకరంగా ఉందని తెలియవచ్చిన రోజున 'గాంధీజీ మరణించినా, పార్టీపాలసిలో ఎట్టిమార్పు రాదు' అని జోషీ తెలిపాడు అని యస్. వి. యస్. ప్రసాదరావు రాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గసభలో చెప్పినట్లుగా 22-9-44 తేదీ 'జమీన్‌రైతు'లో ప్రకటింపబడింది."

కమ్యూనిస్టు వ్యతిరేకముఠాకు, కమ్యూనిస్టుపార్టీమీదనున్న గుడ్డిద్వేషంలో మతులు పోయినట్లుగా కన్పిస్తోంది.

గాంధీజీ నిరశనవ్రతంమీద 17-2-1943 తేదీ ప్రజాశక్తి సంచిక సంపాదకీయంలో ఈక్రిందివిధంగా వ్రాయబడింది :—

"గాంధీజీ పరిష్కారాన్ని కోరుతున్నాడు; వైస్రాయి ప్రతిష్టంభనఇలాగే కొనసాగాలనికోరుతున్నాడు, సామ్రాజ్యాధికారులు ఏవిధంగా మనదేశాన్ని బానిసత్వంలో వుంచాలని చూస్తున్నారో, యిది స్పష్టపరుస్తోంది. వారు క్రిప్స్ రాయబారాన్ని విఫ్నపరిచారు. కాంగ్రెసునాయకులను అరెస్టుచేసి, జాతీయరక్షణకు ప్రమాదాన్ని తెచ్చారు; దేశంయొక్క ఆర్థికజీవనాన్ని విచ్ఛిన్నం జేశారు. ప్రతిష్టకొరకు దేవులాడుతూ, పరిష్కారానికి మార్గం చూపుతున్న గాంధీజీ సూచనలను తృణీకరించివేశారు.

"జపాన్ ఏజంట్లకు, పంచమాంగదళానికి యిది చక్కని అవకాశం. దేశభక్తులెవరూ ప్రభుత్వంవైపునలేరు ప్రజలు కరువువల్ల మాడిపోతున్నారు. దేశమంతటిచేతనూ పూజింపబడుతున్న గాంధీజీ ఉపవాసం చేస్తున్నాడు. పంచమాంగదళం యీవిషమపరిస్థితులను వినియోగించుకోవడానికి, మండుతున్న అగ్నిపై మరింత నెయ్యిపోయచూస్తుంది.

"అందుచే ప్రజలందరూ యీ అగ్నిని చల్లార్చడానికి కృషిచెయ్యాలి. ఈ కర్తవ్యాన్ని నెరవేర్చడానికి ప్రపంచప్రజలు మనకు తోడుగావున్నారు. చైనావారు, అమెరికనులు యీ ప్రతిష్టంభన యిలాగే కొనసాగితే, బర్మాపై తిరుగుదాడి ఆలస్యమవుతుందనీ, అసాధ్యమనీ, తెలసికొంటారు. బ్రిటిష్ ప్రజలు తమప్రభుత్వం హిట్లరుపైరెండోరంగం తెరవడానికి నిరాకరించుతూ, భారతప్రజలపై దాడిసాగించుతుందని గుర్తించుతారు. బ్రిటిషుప్రభుత్వ పాలసీవల్ల 40 కోట్ల భారతీయులు తమవైపుచేరడానికి అభ్యంతరం కలుగుతోందని మిత్రరాజ్యాల ప్రజలకు స్పష్టమవుతుంది. వారు తమ కర్తవ్యాన్ని నెరవేరుస్తారు. భారతీయులమైన మనం మన కర్తవ్యాన్ని నెరవేర్చాలి.

"కాంగ్రెసు ఫాసిజానికి వ్యతిరేకమనీ, దేశరక్షణకొరకే జాతీయైక్యత పునాదిగా కలిగిన జాతీయప్రభుత్వాన్ని కోరిందనీ, గాంధీజీ స్పష్టపరచి సామ్రాజ్యవాదుల దుష్ప్రచారాన్ని బట్టబయలుచేశాడు. విధ్వంసకచర్యలు, బాంబులువేయడం, కాంగ్రెసు కార్యక్రమమనిచెప్పే ఫార్వర్డుబ్లాకు, కాంగ్రెసు సోషలిస్టుల మోసానికి తావులేకుండా చేశాడు.

"గాంధీజీ అరెస్టునుజూచి రెచ్చినటులే, దేశభక్తులు గాంధీజీ ఉపవాసాన్నిగాంచి రెచ్చకూడదు. అది పంచమాంగదళానికి మాత్రమే ఉపయోగపడుతుంది. నిరంకుశాధికారుల చేతులనుమాత్రమే బలపరుస్తుంది. భారత ప్రజల మందరం ఐక్యమైతే గాంధీజీని విడుదలచేయించగలం. దేశభక్తివున్న ప్రతిపౌరుడూ, ప్రతిసంస్థా గాంధీజీని విడుదల చేయించుదామని ప్రతినబూనాలి. అందుచే మననినాదాలు :

విధ్వంసక చర్యలను ఆపుచేయండి !

గాంధీజీని విడుదల చేయించండి ! !"

గాంధీజీ నిరశనవ్రతం సాగించగానే, అప్పుడు సమావేశమవుతున్న కమ్యూనిస్టుపార్టీయొక్క కేంద్రకమిటీ గాంధిజీని విడుదలచేయించడానికి హిందూ-ముస్లిములు అందరూ ఐక్యంగావాలని నినాదమిచ్చింది. గాంధీజీ విడుదలకు కామ్రేడ్ జోషీ అధ్యక్షతక్రింద బొంబాయిలో 20 వేల ప్రజలతో, భారతదేశంలో మొదటిమీటింగు జరిగింది. భారతదేశమంతటా కమ్యూనిస్టులు ఇతర దేశసేవకులతో కలిసి బహిరంగసభలు జరిపారు. ఆంధ్రదేశంలో గ్రామగ్రామాన, పట్టణపట్టణాన కమ్యూనిస్టులు బహిరంగసభలుపెట్టి ఆందోళనచేయడం, ఇంటింటికి తిరిగి ప్రచారం జేయడం, 3 లక్షలకుపైగా ఆంధ్ర ప్రజానీకాన్ని సభలలో సమీకరించడం, ఆంధ్ర ప్రజలకు తెలిసింది. అప్పుడు ఈ కమ్యూనిస్టు వ్యతిరేకముఠా ఎక్కడా కన్పించలేదు.

గాంధీజీ ఉపవాససమయంలో ప్రకటింపబడిన గాంధీజీ - వైస్రాయి మధ్య లేఖలతో ఈముఠానోళ్ళు మూతబడ్డాయి. తాము కాంగ్రెసుపేరుతో సాగించే విధ్వంసకచిర్యలు కాంగ్రెసు ఉద్యమంగాదని గాంధీజీలేఖలవల్ల స్పష్టపడింది. జపాను వస్తేనేగాని స్వాతంత్ర్యం రాదని వారు చేసే ప్రచారానికి, కాంగ్రెసుయొక్క ఫాసిస్టు వ్యతిరేక పాలసీకి హస్తిమశకాంతర భేదమున్నదని స్పష్టపడింది. ఆలేఖలతో కమ్యూనిస్టు వ్యతిరేకుల బండారం బయటబడిపోయింది. అందుచే గాధీజీ విడుదల అయితే, తమగుట్టు బట్టబయలవుతుందనేభయం ఈముఠాకు ఉండాలిగాని, వారవలంబించిన విధానం సరియైనదని గాంధీజీలేఖలవల్ల స్పష్టమయిన కమ్యూనిస్టులకెందుకుండాలి ? అంతేగాక ఈముఠా, బానిసభారతదేశంలో గాంధీజీ విడుదల అగుటకన్న జైలులో ఉండటమే మేలని రహస్యంగా గుసగుసలాడుతూ, గాంధీజీని విడుదల చేయించాలంటే విధ్వంసకచర్యలు సాగించమని ప్రజలను, దేశభక్తులను పురిగొల్పారు. అమెరీ ఏమి కోరుతున్నాడో, ఈద్రోహులు అదే



చేయబూనుకున్నారు. అందుచేతనే కమ్యూనిస్టుపార్టీ ఈ కమ్యూనిస్టు వ్యతిరేకుల తప్పుడు ప్రచారానికి మోసపోవద్దని హెచ్చరించింది. వీరినాయకుడు జయప్రకాశ్ నారాయణ్ కాంగ్రెసునాయకుల విడుదలనుగూర్చి ఏమిచెప్పాడో చూడండి :

"కాంగ్రెసునాయకులు జైళ్ళలో వుండుటే ఉత్తమము; భవిష్యత్తులో స్వాతంత్ర్యంపొందడానికి రాజకీయప్రతిష్టంభనమే సరియైన మార్గం."

"మహాత్మాగాంధి, కాంగ్రెసుఅధ్యక్షుడు అజాద్, జవహర్‌లాల్ నెహ్రూ వగైరా నాయకులు విడుదలైతే, ప్రపంచం భారతదేశాన్ని పూర్తిగామరచిపోతుంది. ప్రతిష్టంభనద్వారా కలిగే వత్తిడిపోతుంది. భారతదేశసమస్య తాత్కాలికంగా పరిష్కరింపబడిందనే భావంతో ప్రపంచం అంతా నిద్రపోతుంది. మరల పిచ్చిగాంధీకి తన అనుచరుల్ని జైళ్ళకు పంపాలనే తలంపు వచ్చేంతవరకు, భారతదేశ సమస్య ప్రపంచాన్ని కదపదు. జవహర్‌లాల్‌నెహ్రూ జైలునుండి బైటకువచ్చిన తరువాత యిచ్చే ప్రకటనలను అమెరికన్ పత్రికా విలేఖరులు గంతులువేస్తూ శ్లాఘించవచ్చు; అవి యెంతో అందముగాను, గౌరవప్రదంగాను కనపడినప్పటికీ, వాటివెనుక బలం యేమాత్రం వుండదు. గొప్ప పదజాలంతో కూడుకున్న ప్రకటనల ద్వారా పెద్దరాజ్యాలపై తన ప్రభావాన్ని ప్రసరింపచేద్దామనుకునే నెహ్రూ చర్చిల్, రూజ్‌వెల్టులకు ఎట్టిబాధా కలిగించదు. జైల్లోపల వున్నప్పుడే నెహ్రూ వారికి పెద్ద సమస్యగావుంటాడు కాబట్టి, మన భవిష్యద్విజయానికి ప్రతిష్టంభనను కొనసాగించడమే సరియైన మార్గం." (జయప్రకాశ్ నారాయణ 1943 అక్టోబరులో వ్రాసిన "స్వాతంత్ర్యయోధులకు రెండోజాబు" అనే వ్యాసంనుండి.)

ఇక జోషీమీద ఈ పుకారు లేవదీసిన ఈ యస్. వి. యస్. ప్రసాదరావు ఎవరో కొంచం చూదాం. ఇతనిది కృష్ణాజిల్లా దింటకుర్రుగ్రామం. ఇతడు కమ్యూనిస్టుపార్టీలో ఉన్నప్పుడు, మొదటచేసిన తప్పులకు సంజాయిషీ అడగడం, తప్పులను అంగీకరించి చెంపలు వేసుకోవడం, పార్టీనుండి కొంతకాలం సస్పెండు చేయడంజరిగింది. తరువాతగూడ ఈతడు తన వక్రబుద్ధి మార్చుకోలేదు. అందుచే చివరకు 1944 సెప్టెంబరులో కొద్దికాలంక్రిందట పార్టీనుండి తీసివేయబడ్డాడు. ఇక తీసివేయబడినవారిలో చాలమందివలెనే కమ్యూనిస్టు వ్యతిరేకమందలో ఈమధ్య గలిశాడు. ఎప్పుడో 1943 ఫిబ్రవరిలో గాంధీజీ ఉపవాస సమయంలో జోషీపైబడి యెడల ఈయనకు గుండె తరుక్కుపోతే, 1944 సెప్టెంబరువరకూ పార్టీలో ఎలా ఉండగలిగాడో సమాధానమిస్తాడా ?

ఏదో గాలిలో కమ్యూనిస్టుపార్టీలోకి కొట్టుకొచ్చిన ఇటువంటిరకం అట్టే కాలం పార్టీలో ఉండలేరు. కమ్యూనిస్టుపార్టీయొక్క అగ్నిపరీక్షలో వీరి నిజరంగు కొద్దికాలంలోనే బయట పడుతుంది. బయటకు వెళ్ళగొట్టబడతారు. అటుతర్వాత వారు తమ అసలుమందలో కలుస్తారు.

## అబద్ధం నెం. 3

25–8–44 జమీనురైతు సంచికలో రామకుమారవర్మ, మా సర్క్యులరు 3 వ నెంబరులో వ్రాయబడినట్లు, ఈక్రింది విషయాన్ని వ్రాశాడు :

"ఏయేగ్రామాలలో ఎంతెంతమంది కాంగ్రెసువాదులున్నారు. వారి పలుకుబడి ఎటువంటిది, తగ్గించడానికి ఏమిచెయ్యాలి? పూర్తి అడ్రసుల్తో పంపండి."

రాయలసీమ, గుంటూరుజిల్లా పల్నాడు, సత్తెనపల్లి తాలూకాలలో కరువు తీవ్రమవనున్న పరిస్థితులలో, దేశభక్తులందరితోగూడిన ఆంధ్ర పీపుల్సు రిలీఫు కమిటీని నిర్మించడానికి, వారికి ఆహ్వానాలు పంపడానికి జిల్లాకమిటీలకు రాష్ట్ర కమిటీ కాంగ్రెసువాదుల, ఇతరపెద్దల అడ్రసులు పంపమని, వ్రాయబడింది. వారికి పంపిన విజ్ఞప్తిలోని భాగాలు ఈక్రింద ఇవ్వబడ్డాయి.

"ప్రస్తుతిస్థితి గత సంవత్సరముకంటె ఎక్కువ ప్రమాదాన్ని సూచిస్తోంది. బెంగాలులో మరల ధరలుపెరగడం, ధాన్యం మాయమవడం, అంటువ్యాధుల విజృంభణ, ప్రారంభమయింది. మలబారు, ఒరిస్సాలలో ఆహారపరిస్థితి విషమిస్తోంది. రాయలసీమలోని అనంతపూరు, కర్నూలుజిల్లాలోను, నైజాం స్టేటు తెలింగానా జిల్లాలలోను పంటలుపోయాయి. బెంగాలు పరిస్థితులే భారతదేశమంతటా వ్యాపించే అవకాశమేర్పడుతోంది. ప్రజల్లో ఆహారసమస్య తీవ్రమైనకొలదీ అరాజకత్వం ప్రబలుతుంది. ఐక్యత విచ్ఛిన్నమౌతుంది. గత సంవత్సరం కర్నూలుజిల్లాలో వారంరోజులు ధాన్యపుకొరత ఏర్పడేటప్పటికి లూటీలు, దెబ్బలాటలు, జరిగాయి. అస్సాములో జపానుదండయాత్ర ప్రారంభమయింది. మన స్త్రీలను, మన గృహాలను, ఆస్థిపాస్తులను, ప్రజలను ఐక్యతతో రక్షించుకోవలసిన యీ సమయంలో దేశంలో క్షామం, అంటువ్యాధులు, అరాజకం వుండుట మన జాతి వినాశనానికి దారితీస్తుంది.

"మన నాయకులు జైళ్ళలోనున్నప్పుడు, ఆహారసంక్షోభం తీవ్రమౌతున్నప్పుడు, విదేశదండయాత్ర జరుగుచున్న సమయంలో మనరాష్ట్రంలోనున్న అన్ని ప్రజాసంస్థలు, రాజకీయపార్టీలు చొరవతో ప్రజల నీ విపత్తునుండి తొలగించే ఉద్దేశముతో యీ కరువునివారణకమిటీ ఏర్పరచబడింది. ప్రజలకాహారము, వైద్యసహాయము అందజేయడం పరమావధిగా పెట్టుకొని యీ కమిటీ పనిచేస్తుంది. ఈ కమిటీ మనరాష్ట్రంలో ధనం, ధాన్యం



బట్టలూ వసూలుచేసి బెంగాలు, ఒరిస్సా, రాయలసీమ, మలబారు మొదలైన కరువుప్రాంతాలకు పంపుతుంది. 'ప్రజలకాహారం అందజేయడంలో రిలీఫ్‌వర్కులో రాజకీయ విభేదాలడ్డురావు. కలసి పనిచేయాలిసిన అవకాశము, అవసరము వున్నది' అని బెంగాలు గాంధియనిపేరు బడసిన సతీస్ దాస్‌గుప్త అన్నాడు. ఇదివరలో జాతీయకాంగ్రెసుకు అధ్యక్షతవహించిన నెల్లీసేన్‌గుప్త, సరోజినీదేవికూడ యీఅభిప్రాయాన్నే బలపరుస్తున్నారు. కాబట్టి అన్ని పక్షాలతో కూడిన యీ కమిటీ ప్రజలందరి సహకారముతో పనిచేస్తుంది."

మనదేశాన్ని నేడు ఆహారకరువు, అంటుజాడ్యాలు దహించివేస్తున్నాయి. నాయకులు జైళ్ళలో మ్రగ్గుతున్నారు. దేశాన్ని కరువునుండి కాపాడాలంటే, నాయకులను విడుదలచేయించి జాతీయ ప్రభుత్వాన్ని సాధించాలంటే, కాంగ్రెసు లీగ్. కమ్యూనిస్టులు. ఇతరదేశభక్తులందరూ ఐక్యమవ్వాలి. అని మేము ఏవిధంగా ప్రచారం చేస్తోందీ, కాంగ్రెసువాదులతోకలసి పనిచేయడానికి ఎంత కృషిచేస్తోందీ కాంగ్రెసువాదులకు తెలుసు. విశాఖపట్నం, రాయలసీమ, పల్నాడు, వినుకొండ, సత్తెనపల్లి తాలూకాలలోనూ, పట్టణాలలోనూ, ఆహారసమస్యను పరిష్కరించడానికి ప్రజాసేవకు పూనుకొన్న కాంగ్రెసువాదులతో చేతులుకలిపి పనిచేస్తున్నాం. ప్రజలకు ఎవరైతే సేవచేస్తారో వారికి ప్రజలలో పలుకుబడి హెచ్చుతుంది. ప్రజాసేవ చేయకుండా తటస్థంగా ఇంట్లో కూర్చున్నవారికి పలుకుబడి తగ్గిపోతుంది. తటస్థంగా ఇంట్లో కూర్చోవడమేగాక, ప్రజలప్రయోజనాలకు విరుద్ధంగా ప్రవర్తించే రామకుమారవర్మ లాంటివాళ్ళు ప్రజావిరోధులుగా పరిగణింపబడతారు.

భారతదేశం చాల విశాలమైనది. ఎంతమంది ప్రజాసేవకులకైన తావుంది. దేశసేవకోసం నడుంగట్టినవారు ఒకరి పలుకుబడి తగ్గించడానికి మరొకరు ప్రయత్నించుతూఉంటే, ఇంకా ప్రజాసేవ చేయగలిగినదేముంది? అందరూ కలిసి ప్రజాసేవచేస్తే, దేశమూ రక్షింపబడుతుంది; దేశశ్రేయస్సుకు పాటుబడే పార్టీలు అన్నీ అభివృద్ధి అవుతాయి.

## అబద్ధం నెం. 4

పై సంచికలోనే రామకుమారవర్మచే ఈ క్రిందివిధంగా వ్రాయబడింది.

"ఈ పోరాటం రాజకీయజూదం–పి. సి. జోషి. పొలిటికల్ సర్క్యులర్ నెం. 12 కమ్యూనిస్టుపార్టీ సభ్యులకు మాత్రమే. అనే దానినుండి సంగ్రహించిన విషయాలు : 'ఆంధ్ర' మలబార్ జిల్లాలలో కాంగ్రెసువాదులందరినీ యిదివరలో పంచమాంగదళమని ప్రచారంచేశాము. డాక్యుమెంట్సు చూపించలేకపోయాము. రుజువు చేయలేకపోయాము. కాంగ్రెసు సోషలిస్టుపార్టీని, ఫార్వర్డుబ్లాకు వారినీ పంచమాంగదళమని ప్రచారంచేయాలి."

పై ఉదహరింపబడిన పొలిటికల్ సర్క్యులరు 1943 సెప్టెంబరులో జరిగిన కేంద్రకమిటీ సమావేశానికి. కామ్రేడ్ జోషీ ఇచ్చిన రిపోర్టుకు అనువాదం. దాని హెడ్డింగు "క్లిష్టమౌతున్న పరిస్థితులకు వ్యతిరేకంగా దేశభక్తుల్ని సమీకరించాలి" అని ఉందిగాని, "ఈపోరాటం రాజకీయ జూదం" అని లేదు. ఈ సర్క్యులరులో పంచమాంగదళం నినాదాలు, ఎత్తుగడలు ఏమిటో, వారు దేశభక్తులను, ప్రజలను ఎలా మోసపుచ్చుతున్నారో, వారినే బట్టబయలు చేయడంలో పార్టీసభ్యులు చేస్తున్న పొరబాట్లుఏమిటో వివరంగా వ్రాయబడింది. దానిలో రామకుమారవర్మ తీసుకున్న భాగాన్ని పూర్తిగా ఈక్రింద ఇస్తున్నాను:

"పార్టీ కాంగ్రెసులో పంచమాంగదళాన్ని పేర్కొన్నామే గాని, ఫార్వర్డుబ్లాకు, కాంగ్రెసు సోషలిస్టుపార్టీ, ట్రాట్స్కీయిస్టులు ఎట్లు పంచమాంగదళమో రుజువుచేస్తూ, డాక్యుమెంట్లతోసహా చూపుతూ దేశభక్తులను ఒప్పించేటట్లు చేయలేకపోయాం.

"మన కామ్రేడ్స్ పంచమాంగదళాన్ని గూర్చి వూరికే పదజాలం ఉపయోగించడంలోనే నిమగ్నులయ్యారుగాని, స్థానికంగాను, రాష్ట్రమంతటనూ ప్రత్యక్షచర్యలను ఒక్కొక్కటే తీసుకొని, పంచమాంగదళం తన నినాదాలను ఎలా అమలుజరుపుతోందో చూపడంలేదు.

"కొన్నిచోట్ల ముఖ్యంగా విద్యార్థులలో, మనం ఒక పొరబాటుచేశాం. ఐక్యతకు వ్యతిరేకంగా పంచమాంగదళం తన ప్లాట్‌ఫారంగా ఉపయోగించుకుంటున్న ఆర్గనైజేషన్‌ను అంతనీ, పంచమాంగదళ ఆర్గనైజేషన్ అని పిలువసాగాం. ఇది అసలు పంచమాంగదళాన్ని, దాని వలలో పడిన వారిని, ఒకటిగానే ఎంచడం అవుతుంది. వారిద్దరికీ వున్న తారతమ్యాన్ని మనం గుర్తించలేదు. ఇది దేశభక్తులను పంచమాంగదళ ప్రభావం నుండి విడదీయడం కాకపోగా, వారిని మరింత ఎక్కువగా పంచమాంగదళ ఒడిలోనికి నెట్టినట్లే అవుతుంది. 'ఇదిగో కమ్యూనిస్టులు మిమ్ములనందరినీ పంచమాంగదళమే అంటున్నారు. చూచారా!' అని దేశభక్తులను పంచమాంగదళం తన పలుకుబడిక్రిందనే వుంచుకోడానికి తోడ్పడింది.

"కొన్నిచోట్ల ముఖ్యంగా, మలబారులో పంచమాంగదళానికి మనం యిచ్చే నిర్వచనం ఒక ఉపదేశంలాగ తయారైంది. పంచమాంగదళానికి దేశభక్తికి గల తారతమ్యాన్ని మనం వట్టి నామమాత్రంగానే ఉపయోగించుతూ వచ్చాము. దీని పర్యవసానం ఏమైందంటే. దేశరక్షణపాలసీని మనం అర్థంచేసుకున్నట్లు అర్థంచేసుకొనలేని misguided దేశభక్తులనందరినీ, పంచమాంగదళం అనో. పంచమాంగదళ పలుకుబడిక్రింద వున్నవారనో, అనేస్తూవచ్చాం. దీనివలన సామాన్య కాంగ్రెసువాదులు కాకపోగా కాంగ్రెసులో కొంచెం అతివాదులుగా వుండే నెహ్రూ అనుచరులు కూడ మనకు దూరమయ్యారు.



"మనం చేసిన తప్పు యిది. అదివరకే వారికున్న దురభిప్రాయాలవల్లగాని, సందేహాలవల్లగాని, కమ్యూనిస్టులంటే, వున్న దుర్భ్రమలవల్లగాని, మనతో యేకీభవించపోతే, అట్టివారినందరినీ పంచమాంగదళమని అనేస్తున్నాము.

"పంచమాంగళానికి వ్యతిరేకంగా మనంచేసే పోరాటం సరియైనదిగాను, విజయవంతంగాను, వుండాలంటే మనం ముందుగానే వ్యక్తులను సంస్థలను గురించి కాకుండా వారి పాలసీని తీసుకొని అది యెక్కడికి దారితీస్తుందో చూపాలి. ఆ పాలసీ వారి అనుచరులు అనుకునేదానికిగాక పూర్తిగా వ్యతిరేకమార్గానికి యెలా దారితీస్తుందో, అంటే ప్రజల కష్టాలను యెలా మరింత యెక్కువజేస్తుందో, జాతీయంగా యెలా విధ్వంసం కలుగచేసి జపాను దండయాత్రకు అనుకూలించుతుందో, ఆ అనుచరులకు తెలియజెప్పాలి."

పైదానిలో "ఫార్వర్డుబ్లాకు, కాంగ్రెసు సోషలిస్టులు, ట్రాట్స్కీయిస్టులు ఎట్లు పంచమాంగదళమో రుజువుచేస్తూ, డాక్యుమెంట్లతోసహా చూపుతూ దేశభక్తులను ఒప్పించలేకపోయాం."

అని ఉందిగాని, వర్మ అన్నట్లు "కాంగ్రెసువాదులందరినీ పంచమాంగదళం అన్నాం. డాక్యుమెంట్సు చూపించలేకపోయామ"ని ఎక్కడా లేదు. మలబారులో కొంత పొరపాటు జరిగిందని అందులో ఉందిగాని, ఆంధ్రదేశం మాట అసలేలేదు. కామ్రేడ్ జోషీ చెప్పినదాని సారాంశ ఏమంటే, పంచమాంగదళంవాళ్ళకు, వారి ప్రచారంలో కొట్టుకుపోయినవారికి భేదం గ్రహించలేకపోయినామనీ, అందుచే అమాయకంగా ప్రభుత్వంమీద కోపంతో "జపాను వస్తేమాత్రమేమి" అని అనే కొందరు దేశభక్తులను దూరంచేయడం జరిగిందనీ, ఈ లోపాన్ని సవరించాలని, పార్టీసభ్యుల నుద్బోధించాడు.

జపానుప్రమాదం తీవ్రంగాఉన్న రోజుల్లో, రామకుమారవర్మ వగైరాలు జపాను అనుకూలప్రచారం సాగించారు. "ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకమిటీ" పేరుతో ఈముఠా "రణగర్జన" అనే రహస్యపత్రికను నడిపింది. దానిలో జపానురేడియో వినమని ప్రజలను ప్రోత్సాహపరుస్తూ, వాటి "మీటర్లను"కూడ ప్రకటించారు. వీరి ప్రచారానికి కొంతమంది అమాయక యువకులు బలిఅయ్యారు. అటువంటి యువకులందరినీ పంచమాంగదళం అని మేమెప్పుడూ ఆంధ్రలో అనలేదు. జపాను అనుకూలప్రచారానికి మూలకారకులైన భూపతి కోటేశ్వరరావు. మైనేని రామకోటయ్య. చివుకుల వెంకటేశ్వర్లు మొదలైనవారిని మాత్రమే పంచమాంగదళం అని అన్నాం. స్థానికకమ్యూనిస్టులు వీరు గ్రామాల్లోచేసిన జపాను అనుకూలప్రచారాన్ని ప్రాక్టికలుగా ప్రజలకు రుజువుపరిచారు.

ఇప్పుడు జపాను వెనుకకుపోతోంది. ప్రపంచ ప్రజాశక్తులు జయించుతూ ఉన్నవి. వీరి జోస్యం మట్టిపాలయింది. ఇక లాభంలేదని వీరు ప్లేటుమార్చారు.

మేమూ వీరిని పంచమాంగదళంఅనడం మానివేశాం. ఇప్పుడు వీరు నైతికంగా పతనమయినవారిని సైతం ఉపయోగించి కమ్యూనిస్టుపార్టీ మీటింగులలో అల్లరి చేయించడానికి పూనుకొంటున్నారు. ప్రజాసంఘాలను చీల్చడానికి కృషిచేస్తున్నారు. కనుక వీరిని ఇప్పుడు ప్రజావిరోధులు అని అంటాం. వీరిగుట్టు ప్రజలకు బట్టబయలుచేస్తూ, ప్రజలు వీరి ప్రచారానికి మోసపోకుండా కాపాడుతాం. వీరిలో ఎవరైనా తమ తప్పునుగ్రహించి, ప్రజాసేవకు పూనుకుంటే కలిసి పనిచేయడానికి మాకు ఎట్టి అభ్యంతరమూలేదు.

## అబద్ధం నెం. 5

25-8-44 జమీనురైతు సంచికలో రామకుమారవర్మచే ఈక్రిందివిధంగా వ్రాయబడింది :

"అఖిలభారత కాంగ్రెసుకమిటీలో రెండుముఠాలున్నవి. మొదటిముఠాకుచెందిన నెహ్రూ, అజాదులు ఫాసిస్టువ్యతిరేకులు. రెండవముఠాలో గాంధీ, పటేల్, రాజేంద్రప్రసాద్‌లున్నారు. వీరు దేశరక్షణ కార్యాలను భగ్నపరచడం ద్వారానే స్వరాజ్యం వస్తుందని హృదయపూర్వకంగా నమ్మినారు. అఖిలభారత కాంగ్రెసు కమిటీలలో స్పష్టమైన కార్యక్రమమేదీ యివ్వబడనందున, అటుపిమ్మట జరిగిన ఘటనలన్నీ వట్టి అరాచకచర్యలేననీ, కాంగ్రెసు నాయకత్వానికి, వీనికీ ఎట్టిసంబంధంలేదనీ కొందరు భావిస్తున్నారు.

"ఇది సరికాదు. మొదటి రెండురోజులలో జరిగిన ఘటనలన్నీ వట్టి అరాజకచర్యలని చెప్పవచ్చు. కాని అటుపిమ్మటఅందులో కొందరు ప్రవేశించి, వానికి స్పష్టమైన రూపంయిచ్చారు. కాంగ్రెసు కమిటీలో రెండవముఠాకుచెందిన రాజేంద్రప్రసాద్, పటేల్ గాంధీజీ మున్నగువారు సూచించిన స్వరూపమే దేశంలో వ్యాపించింది. దీని ఎత్తుగడలు, రహదారీ సౌకర్యాలను భగ్నపర్చడం, ఉత్పత్తిని స్తంభింపచేయడం."

ఈ పైదానికి అదే సంచికలో

"ఇవి అభూతకల్పనలుకావు. కమ్యూనిస్టుపార్టీ వాఙ్మయము, సర్క్యులర్‌లలోనుండి గైకొనబడినవే. వాటిల్లో గాంధీజీ, రాజేంద్రబాబు, వల్లభాయిపటేలు ప్రభృతులు జపాన్ ఏజెంట్లనే భావాన్ని, విధ్వంసకచర్యలను వారి బృందంవారే జరిపించారనీ



దుష్ప్రచారంచేశారు. కమ్యూనిస్టులు ఎంతకు తెగబడ్డారో దీనివల్ల తెలుస్తుంది."

అని జమీనురైతు వ్యాఖ్యానం వ్రాసింది.

"అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ సెంట్రలుకమిటీ సమావేశం" అనే పుస్తకంలోనుంచి రామకుమారవర్మ ఒకభాగాన్ని తీసుకొని, దానిలోనుంచి వాక్యాలు, మాటలు ఎగరగొట్టి, వికృతపరచి, ప్రకటించాడు. ఆ పుస్తకంలోనుంచే ఆ భాగం పూర్తిగా ఈక్రింద ఇవ్వబడింది :

"బొంబాయిలో జరిగిన అఖిలభారత కాంగ్రెసు కమిటీలో పైవార్తా తీర్మానం ప్యాసయింది. అయినప్పటికీ, జాతీయనాయకత్వంలో రెండు ప్రత్యేక ముఠాలు స్పష్టంగా కనపడ్డాయి. 1. అజాద్, మొదలైన ఫాసిస్టు వ్యతిరేకముఠా. పైతీర్మానం ప్రభుత్వాన్ని బెదరించడానికిమాత్రమేనని వీరు భావించారు. ఈవిధంగా బెదరిస్తే, పోరాట మవసరం లేకుండా దేశాన్ని కాపాడగల మని వీరి అభిప్రాయం. 2. రెండవ ముఠా దేశరక్షణ కార్యాలను ఒక్కసారి భగ్నంచేస్తే, ప్రభుత్వం లొంగుతుందని హృదయ పూర్వకంగా నమ్మినవారు. ఈవిధంగా పూర్వపు పాలసీలోనే ఒక కొత్తదశ ప్రారంభమయింది. అంతేగాని, యీ ముఠాను ఫాసిస్టు అనుకూలముఠా అని పిలవడం పొరపాటు. కాని రోజురోజూ మారుతూన్న పరిస్థితులవల్లను మొదటినుంచీ తామవలంబిస్తూ వచ్చిన విధానంవల్లను, వారు ఫాసిస్టులకు సహాయంచేసే కార్యక్రమానికి దిగడం తప్పనిసరి అయింది. వీరు సామ్రాజ్యవాదం చేతుల్లోనే ముందడుగువేసే అవకాశాన్ని విడిచిపెట్టుతూండడంవల్ల, వీరి విధానం ప్రతి దశలోను తప్పుడుపంథా పట్టింది. ఈవిధంగా "పోరాటం రాబోతూంద"ని ప్రజలలో ఉత్సాహాన్ని రేకెత్తించడంవల్ల కాంగ్రెసు నాయకత్వం ప్రభుత్వదాడికి పూర్తిగా గురిఅయింది.

## అరాజకం, కాంగ్రెసు నాయకత్వం

"అఖిలభారత కాంగ్రెసుకమిటీలో స్పష్టమైన కార్యక్రమమేదీ యివ్వబడనందున, అటుపిమ్మట జరిగిన ఘటనలన్నీ వట్టి అరాజకచర్యలేననీ, కాంగ్రెసు నాయకత్వానికీ - యీ అరాజకచర్యలకూ ఎట్టి సంబంధంలేదనీ, అనేకులు భావిస్తున్నారు. ఇది సరికాదు. మొదటి రెండురోజులలో జరిగిన ఘటనలు ఎట్టి కార్యక్రమంలేని అరాజకచర్యలేనని చెప్పవచ్చును. కాని అటుపిమ్మట ఆ ఉద్యమంలో కొందరు ప్రవేశించి, దానికి స్పష్టమైన స్వరూపాన్ని ఇచ్చారు. కాంగ్రెసు నాయకత్వంలో రెండవముఠాకు చెందిన రాజేంద్రప్రసాద్, పటేల్, గాంధీజీ మొదలైనవారు సూచించినస్వరూపమే దేశంలో వ్యాపించింది.

"కాబట్టి. నేటి పోరాటంయొక్క ప్రధానకార్యక్రమాన్ని యిదివరకే కాంగ్రెసు నాయకత్వంలో ఒకమూతా అంగీకరించింది.

"ఈ పోరాటాన్ని పరిశీలించేటప్పుడు ముఖ్యంగా మనం గమనించవలసిన విషయాలు: దీని స్వభావమేమిటి? దీని నినాదాలు, ఎత్తుగడలు ఏమిటి? దీని ముఖ్యమైన యెత్తుగడ ఏమంటే, రాకపోక మార్గాలను, రహదారులను, ఉత్పత్తిని, స్తంభింపజేయడం. ఈవిధంగాజేస్తే, ప్రభుత్వాన్ని గట్టిదెబ్బతీసి, ప్రజాప్రతినిధులతో రాజీపడటానికి దిగివచ్చేటట్లు చేస్తామని వారి ఆశ."

పైన రామకుమారవర్మ వ్రాసినదానిలో నైతేనేమి, జమీనురైతు వ్యాఖ్యానంలో నైతేనేమి, కమ్యూనిస్టులమీద రెండునిందలు వేయబడినవి.

(1) "కమ్యూనిస్టులు ఒకచోట అగస్టుఅల్లర్లకు, కాంగ్రెసుకు, కాంగ్రెసు నాయకులకు, సంబంధమున్నదనీ, మరొకచోట లేదనీ, వ్రాస్తున్నారు."

(2) "గాంధీజీ, రాజేంద్రప్రసాదు, వల్లభాయిపటేలు ప్రభృతులు జపాన్ ఏజంట్లు అని కమ్యూనిస్టులు ప్రచారం చేశారు."

మొదటిదాన్నిగూర్చి ముందుగా ఆలోచించుదాం. వర్మ ప్రభృతులు జమీనురైతు 1942 అగస్టు ఘటనలు కాంగ్రెసుచే ఆరంభించబడిన ఉద్యమమని ప్రచారం చేస్తూ, యువకులను మోసపుచ్చి, అరాజకచర్యలకు ప్రోత్సహించారు. 1943 ఫిబ్రవరిలో గాంధీజీ-వైస్రాయి ఉత్తరప్రత్యుత్తరాలు ప్రచురించబడినప్పుడు 1942 అగస్టులో కాంగ్రెసు ఉద్యమం ఆరంభించలేదనీ. నాయకుల అరెస్టుతో ప్రజలు ఉద్రేకంతో ప్రారంభించిన చర్యలేననీ, స్పష్టమయింది. గాంధీజీ ఆవిధంగా ప్రకటించడంద్వారా స్వాతంత్రోద్యమానికి ద్రోహంచేశాడని ఆంధ్రదేశంలో వర్మ వగైరాలు మొదట ప్రచారం చేశారు. నిజం తెలుసుకున్న కాంగ్రెసువాదులు వీరి ఈ ప్రచారాన్ని అసహ్యించుకొంటూంటే, వారినుండి దూరమవుతామని భయపడి, "గాంధీజీ అగస్టుఘటనలను కాంగ్రెసు ఆరంభించలేదని చెప్పినా, అరాజకచర్యలను ఖండించలేదుగదా?" అని ప్లేటుమార్చారు.

గాంధీజీ విడుదల అనంతరం "న్యూసు క్రానికల్" విలేఖరి గెల్డరుతో మాట్లాడుతూ, తన అరెస్టుతో తనకు ఉద్యమం ఆరంభించడానికి కాంగ్రెసుఇచ్చిన అధికారం అంతమయిపోయిందనీ, 1942 1944 కాదనీ, ఇక యుద్ధకాలంలో సత్యాగ్రహోద్యమం ఆరంభించబడదనీ, గాంధీజీ అన్నాడు. అప్పుడు జమీనురైతు 14-7-44 సంచిక సంపాదకీయంలో, "క్రిప్సు ప్రతిపాదనలకు, గాంధీజీ సూచనలకు భేదంలేదనీ, ఇలాగేఅయితే ఆగష్టు ఘటనలలోచేసిన త్యాగం వృధా అయింది" అనీ, గాంధీజీని నిందించింది.



"ప్రతిష్టంభనా పరిష్కారమున కంటూ, యీనాడు గాంధీజీ చేసిన సూచనలు ఆలనాటి క్రిప్సు ప్రతిపాదనల అవతారమేగాని, అన్యంగాదనవలసియే వుంది.

"ఆనాడు క్రిప్సు దేశరక్షణపై భారతీయులకు అధికారంయివ్వనంటే, గాంధీజీ యీనాడు "అది మీరే వుంచుకోండి" అని దిగజారాడు.

"సివిలియన్ అధికారం ఆనాడే క్రిప్సు యిస్తానంటే, ఈనాడు అది పుచ్చుకుంటానికి సంసిద్ధులం అంటాడు గాంధీజీ.

"ఇందులకా వేలు, లక్షలుగా ప్రజలు త్యాగాలు చేసింది? ప్రాణాలు బలియిచ్చింది?

ఇందులకే యగుచో—

"రెండు సంవత్సరాలుగా స్వాతంత్ర్యపిపాసులైన ప్రజానీకం త్యాగంచేయవలసిన అవసరమేలేదే? క్రిప్సు సూచనలలోనే ఇదంతా వుండెనే?

"పరిస్థితులు, వాతావరణం మారినమాట నెవ్వరూకాదనలేరు: ఎంతమారినా "స్వాతంత్ర్యరూపం" మారజాలదు అని గుర్తించనొల్లక, ఏసూచనలైతే రెండు సంవత్సరాలక్రితం కాంగ్రెసు తృణీకరించిందో, అంతకన్న అధ్వాన్నమయిన సూచన గాంధీజీ చేయటం, అవి గాంధీజీ సూచనలేఅయినా - ప్రజలు ఆమోదించజాలరు." అంటూ గాంధీజీని నిందించింది.

ఈసంపాదకీయాన్నిచూచి ఆదివరకుజమీనురైతుప్రచారంతో మోసపోయిన కొందరు జమీన్‌రైతు పత్రికను అవతల పారవేశారు. అప్పుడు బుద్ధితెచ్చుకొని, గాంధీజీ గెల్డరుతో రాజకీయ ప్రతిష్టంభన పూర్తిగా అంతం చేయడానికి చేసిన సూచనలకు వ్యతిరేకంగా వ్రాయడం మానివేసింది. ముస్లింలీగు, కమ్యూనిస్టులమీద తన దుష్ప్రచారాన్ని కేంద్రీకరించింది.

తరువాత 25-8-44 వ తేదీన వర్మ వ్యాసానికి వ్యాఖ్యానం వ్రాస్తూ, జమీనురైతు పత్రిక "విధ్వంసక చర్యలను వారి బృందం వారే (గాంధీజీ, పటేలు వగైరా) జరిపించారని దుష్ప్రచారం చేశారు. కమ్యూనిస్టులు ఎంతకు తెగబడ్డారో దీనివల్ల తెలుస్తుంది."అని వ్రాసింది.దీనితర్వాతనే 1-12-44 జమీన్‌రైతులో, అగస్టు ఘటనలను 'రాజకీయ అల్లర్లు' అని అన్నారని కమ్యూనిస్టులను దేశద్రోహులంటూ, 'శోకాభిరామాయణం'తో నిందించింది. అవసరం

వచ్చినట్లల్లా ప్లేటు మార్చడంలో జమీనురైతు నిర్వాహకుల ఉద్దేశ్యమేమిటి? ప్రజలకు జ్ఞాపకశక్తి లేదనుకుంటారా?

పైవిధంగా జమీనురైతు నేటికీ ఆగస్టుఉద్యమం కాంగ్రెసుచే ఆరంభించబడిన ఉద్యమమేనని, ఒకప్పుడు ప్రత్యక్షంగాను, మరొక్కప్పుడు పరోక్షంగాను వ్రాస్తూ ఉంటే, వర్మ వగైరాలు ఇప్పుడు ఏమి ప్రచారం చేస్తున్నారో చూడండి! గాంధీజీ ఉత్తరాలతర్వాత, వైస్రాయికి కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అజాద్ వ్రాసిన వుత్తరం తర్వాత, కిషోరీలాల్ మష్రూవాలా స్టేటుమెంటు తర్వాత, ఆగస్టుఘటనలు కాంగ్రెసు ఆరంభించిన ఉద్యమమని సమర్ధించలేక, చాటుగా 'గాంధీజీమాత్రం రాజకీయవేత్త గదా? మొదట ఉద్యమాన్ని ఆరంభించాడు. అది విఫలమయింది. ఇక వెనుకకుపోవడానికి మార్గం ఆలోచిస్తున్నాడు. అందుచే ఉద్యమం తానారంభించలేదని అనాలిసి వచ్చింది' అని అంటున్నారు. మరొకవైపున 'కమ్యూనిస్టులు బహిరంగంగా కాంగ్రెసు నాయకత్వం ఆగస్టుఉద్యమం ఆరంభించలేదని పత్రికలలో వ్రాస్తూ, పార్టీసభ్యుల కిచ్చే రిపోర్టులలో ఆరంభించారని అంటున్నారు చూచారా?' అని వ్రాశారు. ఆగస్టు ఘటనలలో తమ పాత్రను సమర్థించుకో జూస్తున్నారు.

## మేము ఏమిచెపుతూ వచ్చాం ?

1942 ఆగస్టు 9 న నాయకులు అరెస్టుకాకపూర్వం అఖిలభారత కాంగ్రెసు కమిటీచేసిన తీర్మానంలో పోరాటానికి సంబంధించిన భాగం ఏమంటే ;

> "కాబట్టి తమ జన్మహక్కైన భారతస్వాతంత్ర్యాన్ని సాధించడానికి అహింసావిధానంపై దేశవ్యాపితమైన, బాహుళ్యమైన ప్రజాపోరాటం ప్రారంభించుటకు యీకమిటీ తీర్మానించుచున్నది. గతించిన 22 సంవత్సరాల్లో శాంతియుత పోరాటాలద్వారా సాధించిన అహింసాశక్తిని యావత్తు భారతీయులు వినియోగించడానికి కిప్పుడవకాశం కలుగుతుంది. ఈ అహింసాయుతపోరాటం తప్పనిసరిగా గాంధీజీ నాయకత్వంక్రిందనేసాగాలి. అందుచే నాయకత్వాన్ని స్వీకరించి భారతజాతిని నడపవలసినదిగా యీ సభవారు గాంధీజీని కోరుతున్నారు"

పైదానివల్ల అఖిలభారత కాంగ్రెసుకమిటీ ఉద్యమాన్ని ఆరంభించలేదనీ, అందుకు గాంధీజీని సర్వాధికారిగా నియమించిందనీ, ఉద్యమం అహింసమీదనే ఆధారపడి ఉండాలనీ, నాయకులు అరెస్టుఅయ్యే పరిస్థితులలో ఏమిచేయాలనేది చెప్పలేదనీ, స్పష్టమవుతోంది.

గాంధీజీ ఈ తీర్మానంమీద అఖిలభారత కాంగ్రెసుకమిటీ సమావేశంలో మాట్లాడుతూ, "ఉద్యమం వెంటనే ప్రారంభంగాదు. నాచేతుల్లో మీరు కొన్ని అధికారాలు ఉంచారు. నేనుమొట్టమొదట చేయబూనుకున్నదేమంటే, వైస్రాయిని కలుసుకొని కాంగ్రెసుకోర్కెను అంగీకరించమనికోరడం. ఇది రెండులేక మూడు వారాలు పట్టవచ్చును. ఈలోగా మీరు ఏమిచెయ్యాలి? మన రాట్నము ఉండనే



ఉంది" అంటూ గాంధీజీ ఉద్యమాన్ని ఆరంభించాడనే టాటెన్‌హాం ఆరోపణకు సమాధానంగా, గాంధీజీ పైదానిని వ్రాస్తూ టాటెన్‌హామును సవాలుచేశాడు.

ఆగస్టు 9 న కాంగ్రెసు నాయకులు అరెస్టుఅయిన తర్వాత, కాంగ్రెసు సోషలిస్టు నాయకులు అచ్యుత్‌పట్వర్ధన్, రామమనోహరలోహియా అఖిలభారత కాంగ్రెసుకమిటీ డైరెక్టేటుపేరుతో, 'అఖిలభారత కాంగ్రెసుకమిటీ పోరాటాన్ని ఆరంభించమన్న'దని ప్రకటించారు. ఆగస్టు 9 న కాంగ్రెసు నాయకుల అరెస్టు అయినతర్వాత కొన్నిగంటలకే కామ్రేడ్ జోషీ, కాంగ్రెసు ఉద్యమాన్ని ఆరంభించలేదనీ, ప్రభుత్వం నాయకులను అరెస్టుచేయడంతోనే ఈ అల్లర్లు ఆరంభమయినవనీ, ప్రెసు స్టేటుమెంటు ఇచ్చాడు.

> "దురహంకారులైన సామ్రాజ్యవాదులు మొదట దెబ్బతీశారు. కాంగ్రెస్ రాయబారాలు సాగిద్దామని తయారుగావుంది. నిరంకుశాధికారవర్గం దీనికిచ్చిన జవాబేమిటి? రాయబారాలు జరపడానికిబదులు జాతీయ నాయకులందరినీ అరెస్టుగావించి, పరిస్థితుల నధ్వాన్నం చేసింది. ప్రజలను రెచ్చగొట్టింది ప్రభుత్వం. అరాజకశక్తులు విచ్చలవిడిగా ప్రబలేటట్టు చేసింది. అంధత్వంలో కన్నుమిన్నుగానక కాంగ్రెసుకు, దేశానికి వ్యతిరేకంగా ప్రతికూలశక్తులను సమీకరించి, ఒక రంగంగా తయారుచేయాలని ప్రభుత్వం ప్రయత్నించింది.
>
> "ప్రభుత్వం అనుసరించే మార్గంవల్ల మన ప్రియమాతృభూమికి యెంతో చేటువాటిల్లుతుంది. క్రూర నిరంకుశ విధానంమూలంగా దేశంలో వాటంతటకవే కొట్లాటలు లేస్తాయి. మన జాతీయవాంఛను కాళ్ళక్రింద మట్టగించడంచేత దేశభక్తియుతమైన బ్రిటిషు ప్రతికూలభావాలు ఫాసిస్టు అనుకూలభావాలుగా మారుతాయి. ప్రజల్లో నిస్పృహ, నిరాశ బయల్దేరతాయి: దేశరక్షణపేరుతో ప్రభుత్వం దేశరక్షణకు పునాదులైన ప్రజలను, ప్రజాఐక్యతను, దేశభక్తినీ రూపుమాపాలని యత్నిస్తున్నది. ప్రభుత్వం అవలంబించే విధానఫలితంగా భారతదేశంగూడా మరొకబర్మా కాగలదన్నమాట.
>
> "కమ్యూనిస్టులమైన మేము వర్కింగ్‌కమిటీ సూచించిన పోరాటమార్గం నిజమైన జాతీయ పోరాటమార్గంకాదనీ, అది ఆత్మవినాశనానికే దారితీస్తుందనీ, దృఢంగా నమ్ముతున్నాం. అయినా అఖిలభారత కాంగ్రెసు సంఘంయొక్క నిర్ణయంప్రకారం, జాతీయనాయకులు చివరనిమిషంవరకు సమాధానంకొరకు పాటుపడదామని అదుర్దా ప్రకటించారు. దురహంకారపూరితమైన ప్రభుత్వమే సంక్షోభానికి దారితీసింది.
>
> "కమ్యూనిస్టులమైన మేము శక్తివంచనలేకుండా ప్రభుత్వం తన విధానాన్ని ఉపసంహరించుకోడానికి ప్రభుత్వంపైన ఒత్తిడిచేస్తాం. బేషరతుగా నాయకులను విడుదలచేయమని కోరుటకు, జాతీయప్రభుత్వ స్థాపనకు, భారత స్వాతంత్ర్యానికై కాంగ్రెసుతో ప్రభుత్వం రాయబారాలుజరుప

మనికోరుటకు. ప్రజలనుసమీకరించుతాం. బ్రహ్మాండమైన మన జాతీయోద్యమం అరాచకజ్వాలల్లో భస్మంకాకుండా కాపాడడానికి బద్ధకంకణులమై కృషిచేస్తాం. ప్రభుత్వం మన పవిత్ర జాతీయోద్యమ సదనానికి చిచ్చుపెట్టింది. జరుగనున్న వినాశంనుంచి మన భారతభూమిని రక్షించగలిగేవారు మన ప్రజలే.

"ఈ దారుణపరిస్థితులు గుర్తించి దేశాన్ని రక్షించడానికి పూనుకోండని ప్రతిసోదరుణ్ణీ, ప్రతి ప్రజాసంస్థనీ కోరుతున్నాం. ఈనాడు మనదేశభక్తికే పరీక్షాసమయం ఆసన్నమయింది. నిర్మాణాత్మకమైన మన జాతీయోద్యమం, ఫాసిస్టు హంతకుల నెదుర్కోడానికి మన పరమాయుధం. ఈ శక్తివంతమైన ఉద్యమాన్నే నిర్మూలం గావించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. కాంగ్రెస్ ప్రతికూలరంగాన్ని యేర్పరచజూచే ప్రభుత్వ పన్నాగాలను ధ్వంసంచేయాలి. ఐక్యకంఠంతో కాంగ్రెసు నాయకులను విడుదలచేయాలనీ, జాతీయవాంఛను తీర్చడానికి కాంగ్రెసుతో ప్రభుత్వం రాయబారాలు జరపాలనీ కోరుతున్నాం. భారతీయులయొక్క, మిత్రమండలి దేశాల ప్రజలయొక్క, క్షేమాన్ని గుర్తుంచుకొని ఈకోర్కెను కోరుతున్నాం. మన ఆశయసిద్ధికి ఒకరోజు వెనకబడుతున్నామంటే, ఫాసిస్టుల విజయం ఒకరోజు దగ్గిర పడుతున్నదన్న మాట."

ఇప్పుడు ఎవరుచెప్పింది నిజమని చరిత్ర రుజువుచేసింది? కాంగ్రెసు సోషలిస్టులు, ఫార్వర్డుబ్లాకు, రంగా ప్రభృతులు చెప్పిందా? లేక కమ్యూనిస్టులు చెప్పిందా?

కాంగ్రెసు సంస్థగా ఆగస్టు ఘటనలతో సంబంధం లేకపోయినా, కొంతమంది ప్రముఖ కాంగ్రెసునాయకులు, బొంబాయి అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశం ముందు జరిగిన వర్కింగుకమిటీ సమావేశం తర్వాత, విధ్వంస కార్యక్రమాన్నిగూర్చి చర్చించుకున్నారు. దానిఫలితమే విధ్వంస కార్యక్రమాన్ని గూర్చిన ఆంధ్ర కాంగ్రెసుకమిటీపేర ప్రకటించబడిన సర్క్యులరు. కిషోరీలాల్ మష్రూవాలా గాంధీజీ ప్రియశిష్యుడు. ఈయన విధ్వంసకార్యక్రమాన్ని సమర్థించుతూ 23 ఆగస్టు 1942లో వ్రాయడంగూడ దానిఫలితమే. ఇటువంటిచర్చలు జరిగినట్లుగా గాంధీజీగూడ టాటెనుహాము పుస్తకానికి వ్రాసిన సమాధానంలోచెప్పాడు:

"మష్రూవాలాగారు నా ముఖ్యసహచరుడు. ఆయన అహింసాసిద్ధాంతాన్ని చాలదూరం సాగదీశాడు. ఆయనను బాగుగా తెలిసినవారికి దాన్ని చూస్తే ఆశ్చర్యం కలుగకమానదు. కాని ఆయనచే వ్రాయబడినదానిని నేను సమర్థించపూనుకోలేదు. అవి అతని వ్యక్తిగతాభిప్రాయాలని ఆయన ముందే చెప్పాడు. వంతెనలు, రైలుపట్టాలు మొదలైనవాటిని ధ్వంసంచేయడం అహింసాసూత్రం క్రిందకు వస్తుందా రాదా, అని నేను చర్చించుతుండగా ఆయన వినిఉండవచ్చు. అహింసాయుతంగా పైదానిని ఆచరణలోపెట్టడం సాధ్యమవుతుందా? అని నేను ఎల్లప్పుడూ ప్రశ్నించేవాడిని. పైదానిని



అహింసాయుతంగా చేయడం సాధ్యమవుతుందని నా అభిప్రాయం. అయినప్పటికీ ఆ కార్యక్రమాన్ని అహింసాయుతంగా చేయలేని ప్రజాసామాన్యం ముందుపెట్టడం ప్రమాదకరం. ఈ ఉద్యమానికి సంబంధించినంతవరకూ, బ్రిటను జపానులను ఒకేరకంగా చూడటానికి వీలులేదు."

వంతెనలు, రైలుపట్టాలు మొదలైనవాటిని తీసివేయడంవల్ల దేశరక్షణకు దెబ్బతగులుతుంది అనిగాక ప్రయాణీకులకు ప్రాణనష్టం కల్గుతుందని ఆయన భయం. ప్రాణనష్టం కలుగకుండా ప్రజాసామాన్యం వాటిని కొనసాగించలేదు గనుక కూడదన్నారు. ఇదే అపార్థానికి దారితీసింది. ప్రాణనష్టం జరుగకుండాచేస్తే అహింసాసూత్రం క్రిందకు వస్తుంది. గనుక ప్రమాదమున్నదని ప్రయాణీకులకు తెలిపేటందుకు, ఎర్రజండాలు, ఎర్రలైట్లుపెడితే సరిపోతుందనుకున్నారు. ఈ కార్యక్రమాన్నిగూర్చి బొంబాయి అఖిలభారత కాంగ్రెసుకమిటీ సమావేశానికి ముందే, భారతదేశంలో వాదోపవాదాలు జరిగినవి. దీనికి గాంధీజీ వ్యాసాలు, ఉపన్యాసంలోని పరిభాష కొంత తోడయినాయి. పోరాటం "కొద్దికాలములో త్వరగా ముగిసేది" (short & swift)గా ఉంటుంది. "మరొక అవకాశం ఇవ్వడం అనేదే లేదు" "ఇది బహిరంగమైన తిరుగుబాటు (open rebillion)" అని గాంధీజీ అసోసియేటెడ్ప్రెస్ విలేఖరితోఅన్నట్లుగా అన్నిపత్రికలలో పడింది. "బహిరంగ తిరుగుబాటు" తాననలేదనీ, కల్పితగాథనీ గాంధీజీ టాటెన్‌హాముకు సమాధానమిచ్చాడు. కాని సకాలంలో యిది అబద్ధమని ప్రకటింపకపోవుటచే జరగాలిసిన హాని జరిగింది.

"జైళ్ళనేవి మీ ఆలోచనలోనుండి తొలగించండి. ప్రభుత్వం నన్ను స్వేచ్ఛగా వదలితే, మీకు జైళ్ళనింపే ప్రయాసలేకుండాచేస్తాను. ఒకేసారి చాల యెక్కువమంది ఖైదీలను పోషించే భారంగూడ చిక్కులోపడివున్న ప్రభుత్వానికి ఈ సమయంలో కలుగకుండా చేస్తాను." అని తన అరెస్టుకు ముందు అఖిలభారత కాంగ్రెసుకమిటీలో అంత్యోపన్యాసంలో చెప్పాడు.

ఈసారి పోరాటం "కొద్దికాలంలో త్వరగ ముగిసేదిగా" ఉంటుంది: "జైళ్ళను నింపాలిసిన అవసరంలేదు" "బహిరంగ తిరుగుబాటుగా ఉంటుంది." దీన్ని పూర్వం గాంధీజీ సాగించిన సత్యాగ్రహోద్యమాలతో పోల్చి చూచుకున్నారు ప్రజలు. కాంగ్రెసువాదులు, అప్పుడు పోరాటం ఎంతోకాలం జరిగింది. జైళ్ళకు తండోపతండాలుగా వెళ్ళారు. ఈసారి దానికి పూర్తిగా వ్యతిరేకమైన ఎత్తుగడలను గాంధీజీ అవలంబిస్తున్నాడనుకున్నారు. గాంధీగారు ప్రతి వాక్యంలోనూ నొక్కిచెప్పే అహింసాసూత్రం, గాలికిపోయింది. ఇక ప్రజల బుర్రలలో మిగిలింది "కొద్దికాలంలో త్వరగా ముగిసేది." "బహిరంగతిరుగుబాటు" "జైళ్ళు నింపడంలేదు." అనే మాటలుమాత్రమే.

1942 ఆగస్టు 8 వ తేదీ రాత్రిఅఖిలభారత కాంగ్రెసుకమిటీ సమావేశం పూర్తి అయింది. తెల్లవారుఝాముననే నాయకులు అరెస్టుచేయబడ్డారు. అఖిలభారత కాంగ్రెసుకమిటీ పోరాటం ఆరంభించలేదనీ, అందుకు గాంధీజీకి కార్య

క్రమం ఇయ్యలేదనీ, గాంధీజీ మొదట వైస్రాయితో సంభాషణలు జరుపనున్నాడనీ, ప్రజాసామాన్యానికి తెలియజేయడానికి అవకాశం లేకపోయింది. పత్రికలకు ముందే నాయకుల అరెస్టుమాట దేశమంతటా వ్యాపించింది. వర్కింగుకమిటీ సభ్యులేకాక ప్రముఖ కాంగ్రెసునాయకులంతా వెంటనే అరెస్టుచేయబడ్డారు. పొంచికూర్చున్న సామ్రాజ్యవాదులు ఒక్కసారిగా కాంగ్రెసుమీదికి ఉరికారు. మందుపాతర ఒక్క సారి పేలింది. అల్లర్లు సాగాయి. కాంగ్రెసువుద్యమం ఆరంభించిందనీ, కాంగ్రెసు పంచమాంగదళ సంస్థఅనీ, భారతదేశంలోను, యితరదేశాలలోనూ అమెరీ ప్రభృతులు బాకాఊది, తమ చర్యను సమర్థించుకోజూచారు. అట్లు అమెరీ తాళానికి రాగానికి అనుగుణ్యంగా కాంగ్రెసు సోషలిస్టులు, ఫార్వర్డుబ్లాకువారు, రంగాముఠా వగైరాలు తాళంవేశారు. ఆగస్టు అల్లరులు కాంగ్రెసు ఆరంభించిన పోరాటమేనని ప్రచారంచేస్తూ, ప్రజలను విధ్వంసకచర్యలకు ప్రోత్సహించారు.

అట్టి పరిస్థితులలో కాంగ్రెసుసంస్థ పోరాటాన్ని ఆరంభించలేదనీ, కాంగ్రెసు స్వాతంత్ర్యకోర్కె న్యాయమైనదేననీ, కాంగ్రెసు మిత్రరాజ్యాలవిజయం కోరిందనీ, జాతీయప్రభుత్వం ఇస్తే ఫేసిస్టుల బారినుండి ప్రపంచాన్ని రక్షించడంలో తాను పూర్తిశక్తిని వినియోగించుతానని ప్రకటించిందనీ, ఈ ప్రధానసత్యాన్ని మేము ప్రజలముందుంచి, అమెరీప్రభృతులు కాంగ్రెసు సోషలిస్టులు, ఫార్వర్డుబ్లాకు రంగాముఠాల దుష్ప్రచారాన్ని ఎదుర్కొన్నాం.

మా పార్టీలో పార్టీసభ్యులందరూ ప్రతివిషయాన్ని పరిశీలించుతారు. అర్థం చేసుకుంటారు. కార్యక్రమం వేసుకుంటారు. తరువాత కార్యరంగంలోకి ఉరికి, ఎన్ని ఆటంకాలువచ్చినా వెనుదీయక కార్యక్రమాన్ని కొనసాగించుతారు. అలాగే ఆగస్టుఘటనలనుగూర్చి గూడ పరిశీలించడం జరిగింది. 'డాక్టరు అధికారి' కేంద్ర కమిటీకి ఇచ్చిన రిపోర్టులో ఆగస్టు ఘటనలను పరిశీలించాడు. ఆయన రిపోర్టు సారాంశం యిది :

కాంగ్రెసు నాయకత్వంలో రెండుగ్రూపులు ఉన్నవనీ, మొదటిగ్రూపు ఫాసిస్టు ప్రతికూలురనీ, రెండవగ్రూపు యుద్ధంయడల తటస్థంగా ఉండాలనేవారనీ, రెండు గ్రూపులుగూడ ప్రజలను సమీకరించి కాంగ్రెసు-లీగు ఐక్యత సాధించ డానికిబదులు, మెదలకుండా కూర్చొని చొరవను సామ్రాజ్యవాదుల చేతుల్లో ఉంచాయి. సామ్రాజ్యవాదులు నిర్బంధవిధానాన్ని ప్రయోగించి కాంగ్రెసువాదులను రెచ్చగొట్టారు. దానిఫలితముగా వార్ధా వర్కింగుకమిటీ తీర్మానం ప్యాసుఅయింది. అదే 1942 ఆగస్టు 8 న జరిగిన అఖిలభారత కాంగ్రెసుకమిటీలో ఆమోదించ బడింది. దానిప్రకారం ప్రభుత్వ యుద్ధప్రయత్నాలకు సహాయం చేయకుండా కూర్చోవాలని అనే స్థితినుండి, కాంగ్రెసు ఉద్యమం ఆరంభించాలనేస్థితికి వచ్చింది. గాంధీజీకి సర్వాధికారం ఇవ్వబడింది. ఫాసిస్టు ప్రతికూలగ్రూపు ఉద్యమం ఆరంభించుతామనే తీర్మానాన్ని, బ్రిటిషు సామ్రాజ్యవాదులను బెదరించి, అమెరికా, బ్రిటను, చైనా ప్రజల బలంతో లొంగతీయడంగానే భావించింది. రెండవగ్రూపు దేశరక్షణను భగ్నంచేసే కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టడంద్వారానే లొంగ



దీయగలమని నమ్మింది. ఈ రెండవగ్రూపు ఊహించిన స్వరూపమే నాయకుల అరెస్టుతర్వాత దేశంలో వ్యాపించింది.

రిపోర్టులో వ్రాయబడిన పై కాంగ్రెసుసంస్థ లోపలివిషయాలను బహిరంగంగా చర్చించి, అమెరీవాదనలకు బలం కూర్చలేదని వర్మబృందానికి ఏమైనా విచారంగాఉందా? కాంగ్రెసే ఉద్యమాన్ని ఆరంభించిందనీ, విధ్వంసక చర్యలు కాంగ్రెసు కార్యక్రమమేననీ ఆ బృందంవారు ప్రచారంచేశారు. అంతేగాదు; జపానువస్తేనేగాని "స్వాతంత్ర్యం" సంపాదించలేమనిగూడ ప్రచారంచేశారు. పోనీ వీరు మొదట చాల మంచి దేశభక్తులవలె తెలియకచేశారా అనుకుంటే, 1943 ఫిబ్రవరిలో గాంధీజీ-వైస్రాయి ఉత్తరాలు ప్రచురింపబడిన తర్వాతగూడ తమ ధోరణిని మార్చుకోలేదు. వీరు తమ చర్యలద్వారా జపాను ఏజంట్లుగా ప్రవర్తించడమేగాక, బ్రిటిషు ఏజెంట్లు, ఆగస్టు విధ్వంసక కార్యక్రమం కాంగ్రెసు కార్యక్రమమని ప్రచారం చేస్తూఉంటే, దానిని బలపరిచే ప్రచారం వీరుకూడ చేశారు. పై విషయాలను మేము చర్చించదలచుకోలేదు. కాని మామీద అపవాదులు దేశభక్తులలో వ్యాపింపజేసి, కాంగ్రెసునుండి కమ్యూనిస్టులను తొలగించి, కాంగ్రెసును విచ్ఛిన్నంచేయ బూనుకొన్నారు. అందుచే ఇప్పుడు ఈవిషయాలను బహిరంగంగా చర్చించవలసివచ్చింది. వర్మ, జమీనురైతు బృందం ఇకనైనా పై ప్రచారాన్ని కట్టిపెట్టడం దేశానికి, కాంగ్రెసుసంస్థకు, తమకు శ్రేయస్కరం.

## గాంధీజీని పంచమాంగదళం అన్నామా?

ఇక రెండవవిషయం: "గాంధీ, రాజేంద్రప్రసాదు, వల్లభాయిపటేలు ప్రభృతులు జపానుఏజంట్లు" అని కమ్యూనిస్టులు ప్రచారంచేశారనేది వర్మ మా రిపోర్టులోదని చెప్పి వ్రాసిన తప్పుడువ్రాత. రిపోర్టులో యదార్థంగా ఉన్నదీ లేనిదీ చూడడానికి ఆ రిపోర్టుభాగాలను ఇంతకుముందే వ్రాశాను. వాటిని పోల్చిచూస్తే ఆ ఆరోపణ శుద్ధ అబద్ధమని తేలుతుంది :

> "ఈవిధంగా పూర్వపు పాలసీలోనే ఒకకొత్తదశ ప్రారంభమయింది. అంతేగాని, యీ ముఠాను ఫాసిస్టు అనుకూలముఠా అని పిలవడం పొరబాటు. కాని రోజురోజూ మారుతూన్న పరిస్థితులవల్లను, మొదటినుంచీ తామవలంబిస్తూ వచ్చిన విధానమువల్లను, వారు ఫాసిస్టులకు సహాయంచేసే కార్యక్రమానికి దిగడం తప్పనిసరి అయింది. వీరు సామ్రాజ్యవాదం చేతుల్లోనే ముందడుగువేసే అవకాశాన్ని విడిచిపెట్టుతూండడంవల్ల, వీరివిధానం ప్రతిదశలోను తప్పుడుపంథాపట్టింది. ఈవిధంగా "పోరాటం రాబోతూంద"ని ప్రజలలో ఉత్సాహాన్ని రేకెత్తించడంవల్ల కాంగ్రెసు నాయకత్వం ప్రభుత్వ దాడికి పూర్తిగా గురి అయింది."

అనే రిపోర్టులోని భాగం మినహాయించబడింది. దానిలో "అంతేగాని ఈముఠాను ఫాసిస్టు అనుకూలముఠా అని పిలవడం పొరబాటు" అని స్పష్టంగా

వ్రాయబడినప్పుడు. గాంధీజీ, రాజేంద్రప్రసాదు, పటేలు ప్రభృతులను జపాను ఏజంట్లు అన్నారనడంలో అర్థమేముంది? తరువాత వాక్యంలో నైతం వారు జపాను ఏజంట్లు అనే అర్థంగూడ రావడంలేదే! వారు బుద్ధిపూర్వకంగా జపాను భారత దేశంమీదికి రావాలని, ఆ కార్యక్రమం అవలంబించారని ఎక్కడాలేదే! వారు అవలంబించిన కార్యక్రమం, వారనుకోకపోయినా జపానుకు అనుకూలంగా పరిణమించిందని మాత్రమే దాని అర్థం. కమ్యూనిస్టు వ్యతిరేకశిఖామణులారా! మీరు ఎలాంటి పచ్చిఅబద్ధాలు ఆడడానికైనా, ఫోర్జరీలు చేయడానికైనా, వెనుకంజ వేయరన్నమాట!!!

## అబద్ధం నెం. 6

"క్రిప్పు సూచనల నాధారంగా చేసుకొని కాంగ్రెసు - లీగు ఒడంబడిక కుదుర్చుకోవలసిఉంది" అని పార్టీనినాదాలలో ఒకటనీ, బ్రిటిషుప్రభుత్వం గూడ అనేది ఇదేననీ, కోలనారు 4-2-44 జమీనురైతులో వ్రాశాడు. నేటివరకూ యీ కమ్యూనిస్టు వ్యతిరేకులు కమ్యూనిస్టులు సామ్రాజ్యవాదుల పన్నాగమైన క్రిప్పు సూచనలలో కాంగ్రెసును దూకమన్నారని, దుష్ప్రచారం సాగించుతున్నారు.

బ్రిటిషుసామ్రాజ్యవాదులు ప్రపంచప్రజల వత్తిడితో క్రిప్పురాయబారాన్ని పంపవలసివచ్చిందనీ, "క్రిప్పు సూచనలు ఒకవైపు బ్రిటిషుప్రజలను మోసపుచ్చడానికి, మరొకవైపు మనలోగల చీలికలను సాకుగాతీసుకొని నిజమైనఅధికారాన్ని తన గుప్పెటలో ఉంచుకోడానికి, ఉద్దేశించబడ్డాయనీ", కాంగ్రెసు-లీగులు ఐక్యమయితే "ఈ పన్నాగాన్ని" భగ్నం చేయవచ్చునీ, నిజమైన జాతీయప్రభుత్వాన్ని సంపాదించవచ్చునీ, కమ్యూనిస్టులు చెప్పారు. అంతేగాని, క్రిప్పు ప్రతిపాదనలు అంగీకరించమని ఎన్నడూ చెప్పలేదు. వాటిని అంగీకరించాలా లేదా అనే ప్రశ్న ప్రజల శక్తిమీద నమ్మకంలేనివారే వేస్తారు. కమ్యూనిస్టులకు ప్రజల బలంమీద విశ్వాసముంది. వారి వ్యూహం ప్రజాసమీకరణయే. ప్రజాసమీకరణద్వారా ఎంతటి పనియైనా సాధించగలుగుతామని వారి దృఢవిశ్వాసం. క్రిప్పు సూచనలయెడల కమ్యూనిస్టుపార్టీ వైఖరినిగూర్చి, డాక్టరు అధికారి 1942 సెప్టెంబరులో జరిగిన కేంద్రకమిటీ కిచ్చిన రిపోర్టులోని ఈ క్రిందిభాగాన్ని చూస్తే స్పష్టమవుతుంది:

### క్రిప్పు రాయబారం

"ఈవిధంగా జాతీయ నాయకత్వం "నిరీక్షిస్తూ కూర్చునే" విధానమవలంబిస్తూన్నప్పుడు, తమ చుట్టూవున్న ప్రపంచమంతా గిరగిర తిరుగుతూంది. ప్రపంచ పరిస్థితులు విపరీతంగా మార్పు చెందుతున్నాయి. బర్మా, మలయాలను జపాన్ సేనలు స్వాధీనం చేసుకున్నాయి. అక్షరాజ్యాలొక కొత్త తిరుగుదాడిని ప్రారంభించేటట్లున్నాయి. ఈ పరిస్థితులవల్ల ప్రపంచ ప్రజల అదుర్దా హెచ్చింది. వారి ఒత్తిడికి బ్రిటిష్ – అమెరికన్ ప్రభు



త్వాలు లొంగవలసి వచ్చింది. బ్రిటిష్ ప్రభుత్వం క్రిప్పుద్వారా కొన్ని సూచనలు పంపవలసివచ్చింది. ఈసూచనల అంతరార్థం యేమిటి? భారత దేశ స్వాతంత్ర్య సమస్య విషయంలో బ్రిటిషు ప్రభుత్వం పూర్వంమాదిరిగానే ఉపేక్షవహించడానికి వీల్లేకపోయింది. భారతీయులకు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించుతున్నామని బ్రిటిషు ప్రజలయెదుట రుజువుపరచవలసివచ్చింది. కాని, ఆ సూచనలలోనే ఒక మర్మం దాగియుంది. మన దేశీయులలోగల చీలికలను ఉపయోగించుకొని, ముఖ్యమైన అధికారాన్ని తమచేతుల్లో ఉంచుకొంటూ మనపై ఒక కొత్త రాజ్యాంగాన్ని రుద్దడమే ఆ మర్మం. కాబట్టి క్రిప్పుసూచనలు ఒకవైపు బ్రిటిషుప్రజల్ని మోసపుచ్చడానికీ, మరొకవైపు మనలోగల చీలికలను సాకుగా తీసుకొని నిజమైన అధికారాన్ని తమ గుప్పెట్లోనే ఉంచుకోవడానికీ, ఉద్దేశించబడ్డాయి. ఈ పన్నాగాన్ని భగ్నంగావించడమెలాగు? జాతీయ ప్రభుత్వంకొరకు కాంగ్రెసు, ముస్లింలీగ్‌లు ఒడంబడిక చేసుకోవడంద్వారా, ఈరెండు సంస్థలలో ఐక్యత కుదిరితే, జాతీయ ప్రభుత్వస్థాపనకొక ఆచరణయోగ్యమైన కార్యక్రమాన్ని ఈయవచ్చు. కాని, జాతీయ నాయకత్వ మీకర్తవ్యాన్ని నెరవేర్చలేకపోయింది. విషమ పరిస్థితులలో యీవిధంగా సంఘీభావాన్ని కుదర్చకపోవడంవల్ల, సామ్రాజ్యవాదుల పన్నాగం సఫలమయింది. తాము భారతీయులకు స్వాతంత్ర్యాన్ని ఇచ్చామనీ, కాని భారతీయులలోనే ఐక్యతలేదనీ, వారు జపాన్‌కొరకు నిరీక్షిస్తున్నారనీ, సామ్రాజ్యవాదులు బ్రిటిష్ ప్రజలకు చెప్ప సాహసించారు. మన దేశీయులలోవున్న అనైక్యతను, బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుల దుర్బలత్వాన్ని, నిరంకుశవాదులు విరివిగా ఉపయోగించుకొని, బ్రిటిష్ ప్రజలకు – భారతీయులకు, మధ్య చీలిక నేర్పరచగలిగారు.

క్రిప్పుసూచనలను అంగీకరించవలసిందా? నిరాకరించడం సరియేనా?

"పార్టీ సభ్యులలో తరచు బయల్దేరే ఒక ప్రశ్నకు యీసందర్భంలో జవాబు చెప్పవలసియుంది. క్రిప్పుసూచనలను నిరాకరించడంలో కాంగ్రెసు సరియైనపని చేసిందా? లేక తప్పుచేసిందా? అని అనేకులు ప్రశ్నించుతున్నారు. ప్రశ్నను ఈవిధంగా వేయడమేతప్పు. మనలోగల అనైక్యతను ఆధారం జేసుకొని సామ్రాజ్యవాద మొక పన్నాగం పన్నింది. కాబట్టి, భారతీయుల మొదటి కర్తవ్యమేమంటే, ఈ పన్నాగాన్ని పటాపంచలు గావించడం. ఇదెలా సాధ్యమౌతుంది? జాతీయరక్షణ, జాతీయ ప్రభుత్వం – వీటికై మనమంతా చేయిచేయి కలిపి ఐక్యతతో నిలబడడంద్వారా సాధ్యమవుతుంది. ఈవిషయాన్ని మనం స్పష్టంగాగ్రహించాలి. సామ్రాజ్యవాదులు మనకై పన్నిన వ్యూహాన్ని భగ్నం గావించుటకై మన మంత కంటె బలవత్తరమైన వ్యూహాన్ని పన్నవలసి యుంది. ఈ అవసరాన్ని మనం బాగా అర్థంచేసుకోవాలి. చచ్చిపోయిన వ్యక్తి ఎలా చచ్చిపోయాడో పరీక్ష చేసేమాదిరిగా మనం క్రిప్పు సూచనలను పరీక్షచేయకూడదు. వాటి

వ్రాయబడినప్పుడు. గాంధీజీ, రాజేంద్రప్రసాదు, పటేలు ప్రభృతులను జపాను ఏజంట్లు అన్నారనడంలో అర్థమేముంది? తరువాత వాక్యంలో నైతం వారు జపాను ఏజంట్లు అనే అర్థంగూడ రావడంలేదే! వారు బుద్ధిపూర్వకంగా జపాను భారత దేశంమీదికి రావాలని, ఆ కార్యక్రమం అవలంబించారని ఎక్కడాలేదే! వారు అవలంబించిన కార్యక్రమం, వారనుకోకపోయినా జపానుకు అనుకూలంగా పరిణమించిందని మాత్రమే దాని అర్థం. కమ్యూనిస్టు వ్యతిరేకశిఖామణులారా! మీరు ఎలాంటి పచ్చిఅబద్ధాలు ఆడడానికైనా, ఫోర్జరీలు చేయడానికైనా, వెనుకంజ వేయరన్నమాట!!!

## అబద్ధం నెం. 6

"క్రిప్పు సూచనల నాధారంగా చేసుకొని కాంగ్రెసు-లీగు ఒడంబడిక కుదుర్చుకోవలసిఉంది" అని పార్టీనినాదాలలో ఒకటనీ, బ్రిటిషుప్రభుత్వం గూడ అనేది ఇదేననీ, కోలనారు 4-2-44 జమీనురైతులో వ్రాశాడు. నేటివరకూ యీ కమ్యూనిస్టు వ్యతిరేకులు కమ్యూనిస్టులు సామ్రాజ్యవాదుల పన్నాగమైన క్రిప్పు సూచనలలో కాంగ్రెసును దూకమన్నారని, దుష్ప్రచారం సాగించుతున్నారు.

బ్రిటిషుసామ్రాజ్యవాదులు ప్రపంచప్రజల వత్తిడితో క్రిప్పురాయబారాన్ని పంపవలసివచ్చిందనీ, "క్రిప్పు సూచనలు ఒకవైపు బ్రిటిషుప్రజలను మోసపుచ్చడానికి, మరొకవైపు మనలోగల చీలికలను సాకుగాతీసుకొని నిజమైనఅధికారాన్ని తన గుప్పెటలో ఉంచుకోడానికి, ఉద్దేశించబడ్డాయనీ", కాంగ్రెసు-లీగులు ఐక్యమయితే "ఈ పన్నాగాన్ని" భగ్నం చేయవచ్చునీ, నిజమైన జాతీయప్రభుత్వాన్ని సంపాదించవచ్చునీ, కమ్యూనిస్టులు చెప్పారు. అంతేగాని, క్రిప్పు ప్రతిపాదనలు అంగీకరించమని ఎన్నడూ చెప్పలేదు. వాటిని అంగీకరించాలా లేదా అనే ప్రశ్న ప్రజల శక్తిమీద నమ్మకంలేనివారే వేస్తారు. కమ్యూనిస్టులకు ప్రజల బలంమీద విశ్వాసముంది. వారి వ్యూహం ప్రజాసమీకరణయే. ప్రజాసమీకరణద్వారా ఎంతటి పనియైనా సాధించగలుగుతామని వారి దృఢవిశ్వాసం. క్రిప్పు సూచనలయెడల కమ్యూనిస్టుపార్టీ వైఖరినిగూర్చి, డాక్టరు అధికారి 1942 సెప్టెంబరులో జరిగిన కేంద్రకమిటీ కిచ్చిన రిపోర్టులోని ఈ క్రిందిభాగాన్ని చూస్తే స్పష్టమవుతుంది:

### క్రిప్పు రాయబారం

"ఈవిధంగా జాతీయ నాయకత్వం "నిరీక్షిస్తూ కూర్చునే" విధానమవలంబిస్తూన్నప్పుడు, తమ చుట్టూవున్న ప్రపంచమంతా గిరగిర తిరుగుతూంది. ప్రపంచ పరిస్థితులు విపరీతంగా మార్పు చెందుతున్నాయి. బర్మా, మలయాలను జపాన్ సేనలు స్వాధీనం చేసుకున్నాయి. అక్షరాజ్యాలొక కొత్త తిరుగుదాడిని ప్రారంభించేటట్లున్నాయి. ఈ పరిస్థితులవల్ల ప్రపంచ ప్రజల అదుర్దా హెచ్చింది. వారి ఒత్తిడికి బ్రిటిష్ – అమెరికన్ ప్రభు



త్వాలు లొంగవలసి వచ్చింది. బ్రిటిష్ ప్రభుత్వం క్రిప్పుద్వారా కొన్ని సూచనలు పంపవలసివచ్చింది. ఈసూచనల అంతరార్థం యేమిటి? భారత దేశ స్వాతంత్ర్య సమస్య విషయంలో బ్రిటిషు ప్రభుత్వం పూర్వంమాదిరిగానే ఉపేక్షవహించడానికి వీల్లేకపోయింది. భారతీయులకు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించుతున్నామని బ్రిటిషు ప్రజలయెదుట రుజువుపరచవలసివచ్చింది. కాని, ఆ సూచనలలోనే ఒక మర్మం దాగియుంది. మన దేశీయులలోగల చీలికలను ఉపయోగించుకొని, ముఖ్యమైన అధికారాన్ని తమచేతుల్లో ఉంచుకొంటూ మనపై ఒక కొత్త రాజ్యాంగాన్ని రుద్దడమే ఆ మర్మం. కాబట్టి క్రిప్పుసూచనలు ఒకవైపు బ్రిటిషుప్రజల్ని మోసపుచ్చడానికీ, మరొకవైపు మనలోగల చీలికలను సాకుగా తీసుకొని నిజమైన అధికారాన్ని తమ గుప్పెట్లోనే ఉంచుకోవడానికీ, ఉద్దేశించబడ్డాయి. ఈ పన్నాగాన్ని భగ్నంగావించడమెలాగు? జాతీయ ప్రభుత్వంకొరకు కాంగ్రెసు, ముస్లింలీగ్‌లు ఒడంబడిక చేసుకోవడంద్వారా, ఈరెండు సంస్థలలో ఐక్యత కుదిరితే, జాతీయ ప్రభుత్వస్థాపనకొరక ఆచరణయోగ్యమైన కార్యక్రమాన్ని ఈయవచ్చు. కాని, జాతీయ నాయకత్వ మీకర్తవ్యాన్ని నెరవేర్చలేకపోయింది. విషమ పరిస్థితులలో యీవిధంగా సంఘీభావాన్ని కుదర్చకపోవడంవల్ల, సామ్రాజ్యవాదుల పన్నాగం సఫలమయింది. తాము భారతీయులకు స్వాతంత్ర్యాన్ని ఇచ్చామనీ, కాని భారతీయులలోనే ఐక్యతలేదనీ, వారు జపాన్‌కొరకు నిరీక్షిస్తున్నారనీ, సామ్రాజ్యవాదులు బ్రిటిష్ ప్రజలకు చెప్ప సాహసించారు. మన దేశీయులలోవున్న అనైక్యతను, బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుల దుర్బలత్వాన్ని, నిరంకుశవాదులు విరివిగా ఉపయోగించుకొని, బ్రిటిష్ ప్రజలకు – భారతీయులకు, మధ్య చీలిక నేర్పరచగలిగారు.

క్రిప్పుసూచనలను అంగీకరించవలసిందా? నిరాకరించడం సరియేనా?

"పార్టీ సభ్యులలో తరచు బయల్దేరే ఒక ప్రశ్నకు యీసందర్భంలో జవాబు చెప్పవలసియుంది. క్రిప్పుసూచనలను నిరాకరించడంలో కాంగ్రెసు సరియైనపని చేసిందా? లేక తప్పుచేసిందా? అని అనేకులు ప్రశ్నించుతున్నారు. ప్రశ్నను ఈవిధంగా వేయడమేతప్పు. మనలోగల అనైక్యతను ఆధారం జేసుకొని సామ్రాజ్యవాద మొక పన్నాగం పన్నింది. కాబట్టి, భారతీయుల మొదటి కర్తవ్యమేమంటే, ఈ పన్నాగాన్ని పటాపంచలుగావించడం. ఇదెలా సాధ్యమౌతుంది? జాతీయరక్షణ, జాతీయ ప్రభుత్వం – వీటికై మనమంతా చేయిచేయి కలిపి ఐక్యతతో నిలబడడంద్వారా సాధ్యమవుతుంది. ఈవిషయాన్ని మనం స్పష్టంగాగ్రహించాలి. సామ్రాజ్యవాదులు మనకై పన్నిన వ్యూహాన్ని భగ్నం గావించుటకై మన మంతకంటె బలవత్తరమైన వ్యూహాన్ని పన్నవలసి యుంది. ఈ అవసరాన్ని మనం బాగా అర్థంచేసుకోవాలి. చచ్చిపోయిన వ్యక్తి ఎలా చచ్చిపోయాడో పరీక్ష చేసేమాదిరిగా మనం క్రిప్పు సూచనలను పరీక్షచేయకూడదు. వాటిని

నిరాకరించడంలో కాంగ్రెసు సరియైనపని చేసిందా? లేక, వాటిని అంగీక రించి యుండవలసిందా? అని ప్రశ్నించడంవల్ల మనం సరిగా యిలాంటి పరీక్షే చేస్తున్నాం. దీనిద్వారా భారతీయులు నేర్చుకోవలసిన పాఠమేదో మనం తెలుసుకోవాలి; ఈ పాఠాన్ని ప్రజలకు బోధించాలి. క్రిప్సురాయ బారంవల్ల మనం నేర్చుకున్న పాఠమేది? మనలో మనకు సంపూర్ణమైన జాతీయైక్యత ఉంటే, సామ్రాజ్యవాదాన్ని యీరోజున గొయ్యితీసి పాతి పెట్టవచ్చు. ఈ పాఠాన్ని ప్రజలకు బోధించడం మన కర్తవ్యం.

## అబద్ధం నెం. 7

1-12-44వ తేదీ జమీనురైతులో రామకుమారవర్మచే వ్రాయబడిన వ్యాస ములో ఈ క్రిందివిధంగా ఉంది:

"కాంగ్రెసువాదులలో 'అతివాదు' లనుకున్నవారితో వీరికి చాలారోజులు సంబంధం వుండేది. యీనాడు వారినితిట్టుచు 'మిత వాదు'లందర్నీ మావాళ్ళేనని కౌగిలించుకోబోతారు దీనికి కారణం ప్రతిసంస్థలో ప్రవేశించుటకు. ఆసంస్థలలో సంఘర్షణ వుంటేనేగాని వీరు బలపరుచుటకు అవకాశములేదు. సుప్రసిద్ధ దేశభక్తులందర్నీ పంచమాంగదళమనే పేరుతో ప్రజల్లో తిట్టుచున్నారు. వారిమీద ద్వేషాన్ని పురిగొల్పాలని మానవత్వాన్ని మంటగలుపుతున్నారు.

'ఈవిషయాన్ని తెలుసుకోటానికి ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ శక్రటరీ వ్రాసిన పార్టీనిర్మాణం అనే పేరుతో 1944 సం॥ మార్చిలో వెలువడిన ప్రజాశక్తి ప్రచురణ నెం. 65 పుస్తకంలో 145 పేజీలో చూడండి. అందులో ఈక్రిందివిధంగా వ్రాయబడింది' (ఈపుస్తకం పార్టీసభ్యులకు మాత్రమే)

"కమ్యూనిస్టుపార్టీకి బద్ధవిరోధులైన గ్రామపెత్తనదార్లతోను, రంగా రైతుసంఘాలవారితోను, కాంగ్రెసుసోషలిస్టులు, రాయిస్టులు, ఫార్వర్డుబ్లాకు, ట్రాట్స్కీయిస్టులతో ఎటువంటి దగ్గరసంబంధం పెట్టుకోకూడదు. అలా సంబంధం పెట్టుకోవడం పార్టీశిక్షణకు వ్యతిరేకం. ఒకరియింటికి ఒకరు వెళ్లుతూ రాసుకుపూసుకు తిరుగ కూడదు. ఏవైనా అవసరమైన వ్యవహారాలుంటే బిజినెస్‌లైక్‌గా మాట్లాడాలి. వారిని ప్రజలు ద్వేషించేలా చేయాలి. అలా చెయ్యా లంటే మనమే ఆచరణలో వారిని ద్వేషించడం చూపించాలి.



"ఈవిధంగా నేడు భారతకమ్యూనిస్టుపార్టీ ప్రజలను నిర్వీర్యు లుగా చేయుటేగాక అంతర్యుద్ధం తలపెట్టింది. కాబట్టి ప్రజలంతా యీవిషయాన్ని గుర్తించి వీరి దుష్ప్రచారాన్ని అరికట్టుచూ కాంగ్రె సునే బలపరస్తారని ఆశిస్తున్నాను."

పార్టీ నిర్మాణం అనే పుస్తకంలో పైన పేర్కొనబడిన భాగాన్నే ఈక్రింద ఇస్తున్నాను:

## పార్టీనుంచి తొలగించబడిన వారితో సంబంధం

"పార్టీనుంచి తొలగింపబడినవారు పార్టీ వ్యతిరేక గ్రూపుల్లోచేరి పార్టీకి దెబ్బకొట్టకుండా ఉండటం చాల అరుదు. వారితో పార్టీసభ్యులు ఎటువంటి దగ్గర సంబంధం పెట్టుకోగూడదు. అలా సంబంధం పెట్టుకోవడం పార్టీ శిక్షణకువ్యతిరేకం ఏవైనా అవసరమైన వ్యవహారాలుంటే, బిజినెస్‌లైక్‌గా మాట్లాడాలి. అంతేగాని ఒకరిఇండ్లకు ఒకరు వెళుతూ, రాసుకు పూసుకు తిరగకూడదు.

"పార్టీకి విరోధముఠాలకు (రంగాగ్రూపు, రాయిస్టులు, ఫార్వర్డుబ్లాకు, కాంగ్రెసు సోషలిస్టులు, ట్రాట్స్కీయిస్టులు) చెందినవారితోను, పార్టీకి బద్ధ విరోధులైన గ్రామ పెత్తందార్లతోనూ పైవిధంగానే మెలగాలి. వారిని ప్రజలు ద్వేషించేలా చెయ్యాలి. అలా చెయ్యాలంటే, మనమే ఆచరణలో వారిని ద్వేషించడం చూపించాలి."

పార్టీ నిర్మాణం అనే పుస్తకం పార్టీ సభ్యులకు ప్రజాసేవ ఎలా చెయ్యాలో శిక్షణ ఇయ్యడానికి ఉద్దేశింపబడింది. కమ్యూనిస్టుపార్టీ ప్రజలపార్టీ. దాని నిర్మాణం, శిక్షణ అంతా ప్రజాసేవ చేయడానికి అనుగుణ్యంగానే ఉంటుంది. ఇందులో రహస్యమేమీలేదు. ఈ పుస్తకం చదివితే, ప్రజాసేవ చెయ్యాలంటే ఎటువంటి కఠినశిక్షణను అనుసరించాలో, ఎంత విజ్ఞానం సంపాదించాలో, రైతులు, కూలీలు, యువకులలో ఎలా పనిచెయ్యాలో, వారి సంఘాలను ఎలా నిర్మించాలో, మొదలైన విషయాలన్నీ బోధపడతాయి. ఈ పుస్తకాన్ని బహిరంగంగానే అమ్మాం. ఎవ రైనా చదవవచ్చు. ఈ పుస్తకాన్ని ప్రచారంలోకి తీసుకురావడంవల్ల, మా పార్టీ యొక్క శిక్షణ, త్యాగం మొదలైనవాటిని చూచి, ఇంకా ఎక్కువమంది యువకులు కమ్యూనిస్టులు అవడం, ఇంకా ఎక్కువమంది సానుభూతిపరులు అవడం, జరుగు తుందని వర్మ ఊహించలేదనుకుంటాను పాపం!

ఇక వర్మవ్రాసిన వ్రాతలను చూద్దాం. పైన పార్టీనిర్మాణంలో ఉన్నదానీ వర్మ వ్రాసినదానినీ పార్టీనిర్మాణంలో అసలుఉన్నదానినీ చూస్తే, వాక్యాలు, మాటలు ఎలా మ్రింగివేయబడినవో, కొత్తవి ఎలా సృష్టించబడ్డవో, ఒకచోట వాక్యా మరొకచోట ఎలా తారుమారు చేయబడినదో తెలుస్తుంది. ఇందు మామూలుగా

విమర్శనలో అవలంబించాల్సిన ప్రాథమిక నీతినే మంటగలిపాడు. "రంగాగ్రూపు" అని అసలు పుస్తకంలోఉంటే. "రంగారైతుసంఘాలు" అని దాని స్థానంలో పెట్టాడు. ఇలా చేయడంలో అతని ఉద్దేశ్యం ఏమిటి? రంగాగ్రూపు ఆర్గనైజు జేస్తున్న రైతుసంఘాలలో ఉన్న ప్రజలందరినీ కమ్యూనిస్టులు నిందిస్తున్నారనే అపోహను వారిలో కల్పించడానికేగాని మరొకటికాదు. ప్రజలు ఎక్కడ ఉంటే కమ్యూనిస్టులు అక్కడఉంటారు. అమాయక ప్రజలమీద కక్షసాధించేది ప్రజా విరోధులు. వారికి ఒకసారి గాకపోతే పదిసార్లు నచ్చజెప్పి ముందుకు తీసుకు పోవడం కమ్యూనిస్టుల పంథా. ఈ విషయం ప్రజలెల్లరకూ తెలిసిందే. అందుచే తనే కమ్యూనిస్టు వ్యతిరేకుల నాయకత్వంక్రింద పోటీసంఘాలు ఆర్గనైజు చేయ బడినప్పటినుండీ, దేశ శ్రేయస్కరమైన కార్యక్రమంమీద ప్రజాసంఘాల ఐక్యత కోసం పాటుబడుతూ ఉన్నాం. అటువంటి ఐక్యత రాకుండా చేస్తోంది ఈ కమ్యూనిస్టు వ్యతిరేకులేనని అందరికీ తెలిసిన విషయమే. అటువంటి ఐక్యతకోసం నిరంతరంకృషిచేస్తాం. కాని అటువంటి ఐక్యతలో ఈ తప్పుడువ్రాతలు వ్రాసేవారికి మాత్రం స్థానముండదు.

రంగాగ్రూపులో వారి ప్రచారంవల్ల మోసపోయిన వారందరిమీద మాకు ద్వేషంలేదు. కమ్యూనిస్టు వ్యతిరేకతయే వృత్తిగా బెట్టుకొని అబద్ధాలప్రచారానికి దిగిన వ్యక్తులయెడల మాత్రమే మా విరోధం. వారి ప్రచారానికి మోసపోయిన యువకులందరికి ఓపికతో విషయాలు నచ్చజెప్పుతాం. 'జమీను రైతు' రంగాగ్రూపు ప్రముఖులు జపాను అనుకూలప్రచారం సాగించుతున్న రోజుల్లోనే, రంగాగ్రూపుకు చెందినంతమాత్రంచేత పంచమాంగదళమనలేదు. కామ్రేడ్ చంద్రం 20-10-1943 తేదీ ప్రజాశక్తిలో "రంగాముఠా పంచమాంగదళమా?" అనే వ్యాసంలో ఈ క్రిందివిధంగా వ్రాశాడు:

"అందుచే 'జమీన్‌రైతు' రాజకీయాలను రంగాముఠా రాజకీయాలుగ పరిగణించుచున్నాం: వానిని పంచమాంగదళ రాజకీయాలని పిలుస్తున్నాం. పూర్వం ఆ ముఠాలోవున్నా యిపుడు పంచమాంగదళ రాజకీయాలను అనుసరించని వారిని మేము పంచమాంగదళమని పిలుచుటలేదు.

"పంచమాంగదళం అని మేము దేశభక్తులందరినీ పిలుస్తున్నామని జపాన్ అనుకూల కార్యక్రమాన్ని అనుసరించేవారు దుష్ప్రచారం చేస్తున్నారు. ఇది అసత్యమని పైన స్పష్టపరచాం. జపాన్ ఏజంట్లు యిచ్చే కార్యక్రమాన్ని ప్రచారం చేసేవారిని మాత్రమే పంచమాంగదళం మంటున్నాము. ఈ తేడాను దేశభక్తులు గమనించగోరెదము"

'కమ్యూనిస్టుపార్టీకి బద్ధవిరోధులైన గ్రామపెత్తనదార్లు, రంగాగ్రూపు, కాంగ్రెసు సోషలిస్టులు, రాయిస్టులు, ఫార్వర్డుబ్లాకువారు, ట్రాట్స్కీయిస్టులు' అనే ప్రజావిరోధులైన వారిని ద్వేషించమని చెప్పడం అంతర్యుద్ధమవుతుందట! వీరిలో కొందరు దేశభక్తులు కాంగ్రెసు అతివాదులట! వారిని అతివాదులని ఇది



వరకెప్పుడో కౌగలించుకున్నామట! వర్మమహాశయా! కమ్యూనిస్టు వ్యతిరేకతతో కాంగ్రెసును ఫాసిస్టు సంస్థఅని తిట్టే రాయిస్టులతోగూడి అక్కడక్కడ తమ బృందంవారు చేతులుకలుపుతున్నారు. ప్రజావిరోధులైన పెత్తనదార్లతోనూ, ట్రాట్స్కీయిస్టులతోనూ చేతులుగలుపుతున్నారు. తమ నిర్వచనం ప్రకారం పైవారుగూడ దేశభక్తులేనా?

పై పేర్కొనబడినవారిలో ఒకొక్కగ్రూపును గూర్చి ఆలోచించుదాం.

## 1. కమ్యూనిస్టుపార్టీకి బద్ధవిరోధులైన గ్రామపెత్తనదార్లు

కొంతమంది గ్రామపెత్తనదార్లు కులతత్వమో లేక కుటుంబతత్వమో ఉపయోగించి, గ్రామాలలో పార్టీలుబెట్టి, గ్రామ సమిష్టిసొమ్మును మ్రింగడం, ప్రభుత్వ తాబేదార్లుగా ప్రవర్తించడం, మొదలైన ఎన్నో ప్రజావ్యతిరేక కార్యాలను చేస్తున్నారు. అటువంటి గ్రామపెత్తనదార్లు అమాయక ప్రజలమీద జరిపే దుర్మార్గ చర్యలను ప్రజా ఐక్యతద్వారా కమ్యూనిస్టుపార్టీ నిర్భయంగా ఎదుర్కొంటూఉంది. అందువల్ల వారు కమ్యూనిస్టుపార్టీకి బద్ధవిరోధులైనారు. కొంతమంది గ్రామపెత్తనదార్లు ప్రపంచపరిస్థితుల ననుసరించి మారుతూ, ప్రజా ఉద్యమాలకు సహాయం చేయడంగాని, చేతగాకపోతే తటస్థంగా ఉండటంగాని జరుగుతోంది. అటువంటి వారితో మాకేమి విరోధంలేదు. ప్రజలచే అసహ్యించుకోబడుతూ, ప్రభుత్వపు తాబేదార్లుగా ఉంటూ, కాంగ్రెసునుగూడ వ్యతిరేకించిన గ్రామపెత్తనదార్లే మా విరోధులు. అట్టివారితోకూడ చేతులుకలిపి, కమ్యూనిస్టుపార్టీని దెబ్బగొట్టడానికి కమ్యూనిస్టువ్యతిరేకులు ప్రయత్నించుచున్నారు.

## 2. రంగా గ్రూపు

ఈ గ్రూపు ఎప్పుడూ స్పష్టమైన రాజకీయ కార్యక్రమంతో పనిచేయలేదు. అపకమ్యూనిస్టు తత్వం, పదవులకోసం ప్రాకులాట, ఈ గ్రూపునిత్యకృత్యాలు. 1939లో బోసు ఫార్వర్డుబ్లాకును ఏర్పరచి కాంగ్రెసును చీల్చ బూనుకున్నప్పుడు, తమ గ్రూపును ఫార్వర్డుబ్లాకులోచేర్చి బోసుకు తోడ్పడ్డారు యీ గ్రూపువారు. రైతులకు కాంగ్రెసు ద్రోహంచేస్తోందనీ, అటువంటి కాంగ్రెసులో అంటిపెట్టుకున్నందుకు కమ్యూనిస్టులను విమర్శించేవారు వీరు. కిసాను-మజ్‌దూరుపార్టీని ఏర్పరచాలని గంతులేసేవారు 1942 ఆగస్టుసమయానికి ప్రపంచపరిస్థితులు తారుమారయ్యాయి. జర్మను సైన్యాలు స్టాలిన్‌గ్రాడువరకూవచ్చాయి. తూర్పున జపాను సైన్యాలు అస్సాం-బెంగాలు సరిహద్దున కూర్చున్నాయి. జర్మను, జపాను సైన్యాలు భారతదేశంలో కలుసుకుంటాయా, ప్రపంచమే ఫాసిస్టుమయం అయిపోతుందా అనిపించింది.

ఇక రంగాగ్రూపు ప్రముఖులు ప్లేటుమార్చారు. సోవియట్ అనుకూలత, ఫేసిస్టు వ్యతిరేకతలకు, స్వస్తిచెప్పారు. ఈ పరిస్థితులలో రైతుసంఘాలు ఉండి నిష్ప్రయోజనమన్నారు. ఆంధ్రరాష్ట్ర రైతుసంఘాన్ని రద్దుచేసి, ఏజంట్లను వేశా

మన్నారు. ఆగస్టు సంరంభంలో కలిశారు. ఒక్కసారిగా కాంగ్రెసుభక్తులయ్యారు. కమ్యూనిస్టులమీద దుమ్మెత్తిపోయ మొదలుపెట్టారు. జపాను అనుకూల ప్రచారం సాగించారు; పూర్తిగా విధ్వంసక పనులను రెచ్చగొట్టారు. వీరు రైతుసంఘాలను రద్దుచేశామన్నప్పటికి, కమ్యూనిస్టులు ఈ క్లిష్టపరిస్థితులలోనే రైతు ఉద్యమాన్ని మున్నెన్నడూ లేనిరీతిని నిర్మించారు. ఇక లాభంలేదని ఎంచి, ఆ పరిస్థితులలో ప్రజాసంఘాలు పనిచేసే అవకాశం లేదన్నవీరే, యీనాడు పోటీ రైతు సంఘాలను విద్యార్థిసంఘాలనుపెట్టి, ప్రజా ఉద్యమ విచ్ఛిన్నానికి పూనుకున్నారు. ఏ నోటితోఅయితే సోవియటు యూనియను ప్రజారాజ్యమని పొగడారో, ఆనోటితోనే ఇప్పుడు సోవియటు యూనియనులో ప్రజాస్వామ్యంలేదనీ, రైతులభూములు లాక్కొని హింసించారనీ వాగుతున్నారు.

ధరలు కంట్రోలుపద్దనీ. మిగులుప్రాంతాలలో రైతులకు స్వంతఖర్చులకు కావలసిన ధాన్యంకన్న ఎక్కువ ఉంచుకోమనీ ఒకవైపు ఆందోళన, ధాన్యం విడుదల చేయవద్దని ప్రచారం: రెండవవైపు తరుగుప్రాంతాలలో, పట్టణాలలో ముప్పావుశేరు రేషనుకావాలని కోరడ ; మిగులు ప్రాంతాలలో బస్తాకు 12 రు. రు 13-8-0 కావాలని ఒకవైపున, తరుగుప్రాంతాలలో బియ్యంధరలు అందుబాటులో లేవని మరొకవైపున ఆందోళన. ఈలాంటి ప్రచారంతో ఆహారకరువును ఎక్కువ చేయడానికి తోడ్పడుతున్నారు.

కమ్యూనిస్టు వ్యతిరేకతయే వీరి కార్యక్రమం. కమ్యూనిస్టులను దెబ్బగొట్టడానికి ఏ అవినీతికార్యానికైనా వెనుదీయరు. జపాను ఓడిపోయి వెనక్కిపోయిన తర్వాత జపాను అనుకూలప్రచారం సాగించి లాభంలేదని మానివేశారు. ఇక ప్రజాఉద్యమ విచ్ఛిన్నానికి పూనుకున్నారు. (రంగాగ్రూపునుగూర్చి త్వరలో పూర్తి వివరాలతో ఒక పుస్తకం ప్రకటిస్తాం.)

## 3. కాంగ్రెసుసోషలిస్టులు

1934 లో రెండవ సత్యాగ్రహోద్యమం అనంతరం స్వాతంత్రోద్యమాన్ని నడపడంలో కాంగ్రెసు అవలంబించుతున్న ఎత్తుగడలతో అసంతృప్తిచెంది నూతన పంథా త్రొక్కబూనిన యువకులతో ఏర్పడింది. అప్పటినుండీ కమ్యూనిస్టు పార్టీ సోదర సోషలిస్టుపార్టీతో దగ్గరసంబంధం పెట్టుకొంటూ, ముందుకు నడుపుతూ వచ్చింది. చివరకు 1939 లో ఈ యుద్ధం ప్రారంభమైనప్పుడు, ఏదీ స్పష్టమైన కార్యక్రమం ఇవ్వక నీళ్ళునమలుతూ కూర్చోడంవలన, కాంగ్రెసు సోషలిస్టుపార్టీ సభ్యులు 100 కి 90 మంది, నాయకత్వంలో కొంతభాగం, కమ్యూనిస్టుపార్టీలో కలిసిపోయారు. ఆంధ్రరాష్ట్రంలో సాధారణసభ్యులు, నాయకులు అందరు 100 కి 100 కమ్యూనిస్టుపార్టీలో చేరారు. జయప్రకాశ్ వగైరాలు అనుచరులులేని నాయకులవలె 1942 ఆగస్టువరకూ గాలిలో ఊగులాడారు.



కాంగ్రెసు నాయకులు అరెస్టు అవడంతో, కాంగ్రెసుపేర జపాను అనుకూల ప్రచారం చేయడం, విధ్వంసకచర్యలు ప్రోత్సహించడం, మొదలైన దేశవినాశనకరమైన పద్ధతులు అవలంబించారు బీహారులో ప్రభుత్వంమీద సాగించిన చర్యల మాట అటుంచి, ప్రజలమీదబడి దోచుకుంటూ అనేక అత్యాచారాలు సాగించుతూ ప్రజాశత్రువులుగా తయారయ్యారు. అందుచే బీహారు మాజీ ప్రధానమంత్రి శ్రీకృష్ణసిన్హా మొదలైన కాంగ్రెసు నాయకులు, ఆ దోపిడీగాండ్ర చర్యలను విరసించారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోవుటచే జపాను అనుకూల ప్రచారం మానివేసి, కమ్యూనిస్టులమీద అసత్యప్రచారం జోరుగా సాగించుతూ, అన్నిచోట్ల కాంగ్రెసును విచ్ఛిన్నంచేయ బూనుకున్నారు.

## 4. ఫార్వర్డుబ్లాకు

1939లో కాంగ్రెసును చీల్చే ఉద్దేశంతో సుభాసుచంద్రబోసుచే ఏర్పరుపబడింది. కాంగ్రెసును విచ్ఛిన్నం చేసేఇతని ఎత్తుగడలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ భారతదేశమంతటా పాటుపడింది. ఇతనికి పలుకుబడివున్న బెంగాలులో కమ్యూనిస్టుపార్టీ ఇతనికాంగ్రెసువిచ్ఛిన్నచర్యలను చాలవరకుభగ్నంచేయగలిగింది. యుద్ధం వచ్చినప్పటినుండి ఫార్వర్డుబ్లాకు ప్రముఖులు జర్మనీ, జపానులతో సంబంధం పెట్టుకొన్నారు. బోసు 1941 లో జపాను పారిపోయాడు. తరువాతనే కొద్దికాలానికి జపాను బ్రిటను, అమెరికాలమీద యుద్ధం ప్రకటించింది. బోసు జపాను సామ్రాజ్యవాదుల పెత్తనంక్రింద కీలుబొమ్మ సైన్యాన్ని, ప్రభుత్వాన్ని ఏర్పరచి భారతదేశాన్ని జపానుకు అమ్మజూచాడు ఫార్వర్డుబ్లాకువారు ఎడతెగకుండా జపాను అనుకూలప్రచారం చేశారు. విధ్వంసకచర్యలు సాగించడమేగాక, ప్రజాసేవకులైన ఫణిచక్రవర్తి మొదలైన ఎందరినో చంపివేశారు. ఈ ద్రోహాలను కమ్యూనిస్టు పార్టీ ఎన్నటికీ మరువదు.

## 5. రాయిస్టులు

ఇక వీరిమాట చెప్పనవసరంలేదు. ప్రభుత్వంవద్దనుండి డబ్బుపుచ్చుకొని పనిచేసే ప్రభుత్వపు ఏజెంట్లు వీరు. కాంగ్రెసును ఫేసిస్టుసంస్థ అని, గాంధీజీ మొదలైన కాంగ్రెసునాయకులను జపాను ఏజెంటని ప్రచారం చేశారు కాంగ్రెసు లీగులు కోరే జాతీయప్రభుత్వం ఫేసిస్టు ప్రభుత్వమనీ, తమతోటి బ్రిటీషుప్రభుత్వ ఏజెంట్లతోగూడిన "ప్రజాప్రభుత్వం" ఏర్పరచాలనీ వీరి వాదన. భారత పెట్టుబడిదార్లు భారత పారిశ్రామికాభివృద్ధికి తయారుచేసిన టాటా - బిర్లా ప్లానుద్వారా భారత పెట్టుబడిదార్ల ఫాసిజం ఏర్పడుతుందనీ, అందుచే బ్రిటీషుప్రభుత్వ ఏజెంట్లతోగూడిన "ప్రజాప్రభుత్వం" క్రింద "పీపుల్సు ప్లాను" కావాలనీ వీరు వాగుతారు. ఈ విధంగా వీరు జాతీయప్రభుత్వానికి, భారత పారిశ్రామికాభివృద్ధికి అడ్డం తగులుతున్నారు. బ్రిటిషు పెట్టుబడిదారీ వర్గానికి కావలసినది అదే. రాయిస్టులు బ్రిటిషు

సామ్రాజ్యవాదుల బంటులని అందరకూ తెలిసిన విషయమే. కనుక వీరినిగూర్చి ఇంకా వివరాలు వ్రాయనవసరంలేదు. వీరుగూడ కమ్యూనిస్టు వ్యతిరేకప్రచారమే తమ కార్యక్రమంగా బెట్టుకొన్నారు.

## 6. ట్రాట్స్కీయిస్టులు

ట్రాట్స్కీయిస్టులు లియన్ ట్రాట్స్కీ అనే అతని అనుచరులు. ఇతడొకప్పుడు రష్యావిప్లవంలో పాల్గొన్నవాడే. కాని సోవియటు యూనియన్‌లో సోషలిజం నిర్మించే విషయంలో లెనిన్, స్టాలిన్‌లతో ఇతడికి అభిప్రాయభేదం వచ్చింది. చుట్టుపట్ల అన్నీ పెట్టుబడిదారీ దేశాలు ఉండగా, సోవియట్ యూనియన్‌లో సోషలిజం నిర్మించలేమని ఇతని వాదన. చరిత్ర స్టాలిన్ చెప్పినదే నిజమని రుజువు చేసింది. ఇతనికి సిద్ధాంతంలో వచ్చిన భేదం క్రమక్రమంగా స్టాలిన్‌యెడల వ్యక్తి ద్వేషంగా మారిపోయింది. తాను ఏకార్మిక, కర్షక ప్రభుత్వమైతే నిర్మించడానికి తోడ్పడ్డాడో, తన తప్పుడు సిద్ధాంతాన్ని రుజువు చేసుకోడానికై, ఆ ప్రభుత్వాన్నే కూల్చడానికి పన్నాగాలు పన్నాడు. సోవియటు యూనియన్‌నుండి 1928 లో వెళ్ళగొట్టబడ్డాడు. అప్పటినుండి ఇతని అనుచరులు జర్మనీ జపాను ఏజెంట్లుగా పని చేయ మొదలెట్టారు. సోవియట్ యూనియన్‌లో ఫ్యాక్టరీలను విధ్వంసంచేసి ప్రాణ, ధన నష్టాలను కల్గించారు. కిరోవులాంటి సోవియటు యూనియను నాయకులను ఎందరినో చంపారు. వీరు సోవియటు యూనియనులోనేగాక, అన్ని దేశాలలోను జపాను, జర్మనీ ఏజెంట్లుగా పనిచేశారు. భారతదేశంలో ఆగస్టు ఘటనలలో తీవ్రంగా పాల్గొన్నారు. సినిమాహాలులలోను, రైలుస్టేషనులలోను ఆ రోజుల్లో బాంబులుపేలి జననష్టం గావడానికి కాంగ్రెసు సోషలిస్టుపార్టీతోపాటు వీరికి భాగముంది. బొంబాయిలో పీపుల్సువార్ ఆఫీసుమీద బాంబు వేయడంలోకూడ కాంగ్రెసు సోషలిస్టుపార్టీవారితోపాటు వీరికి భాగముంది.

## అపవిత్రకూటమి

పైన వివరించినదాన్నిబట్టి, వీరు ఇప్పుడు ఎంతటి దేశభక్తులో బోధపడుతుంది. వీరిని ఒకప్పుడు కౌగలించుకొని, ఇప్పుడు నిందించుచున్నామట! తప్పేముంది? 1939 మునుపు వీరు ప్రజాసేవకో కొద్దిగానో గొప్పగానో కలిసివస్తున్నప్పుడు, కాంగ్రెసుసోషలిస్టులు, రాయిస్టులు, ఫార్వర్డుబ్లాకు, రంగాగ్రూపులతో కలిసి పనిచేశాం. వీరిలో తటపటాయింపు పోగొట్టి, ప్రజాపుద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి కృషిచేశాం. కాని వీరు ప్రజావిరోధులుగా తయారైనప్పుడు వ్యతిరేకించుతున్నాం. టెరరిస్టుగా బయలుదేరిన రాయ్ బ్రిటిషు సామ్రాజ్యవాద బంటుగాలేడా! ఒకప్పుడు కాంగ్రెసు అధ్యక్షుడుగాఉన్న బోసు జపాను ఏజంటుగాలేడా? అలాగే మిగతా గ్రూపుగూడ ప్రజావ్యతిరేకులుగా తయారయినప్పుడు, వారిని వ్యతిరేకించడంలో ఆశ్చర్యమేముంది? అటువంటి ప్రజాద్రోహులతో ఏపార్టీసభ్యుడు స్నేహ



ముగా ఉండగూడదనీ, తాము ద్వేషించాలనీ, ప్రజలచే ద్వేషింప చేయాలనడంలో తప్పేముంది? ఇది "అంతర్యుద్ధాన్ని" రెచ్చగొట్టడమవుతుందా? ఎన్నటికీగాదు. ప్రజాద్రోహులకు వ్యతిరేకంగా సాగించే పోరాటం ప్రజాపోరాట మవుతుంది.

"అంతర్యుద్ధానికి" పురిగొల్పుతున్నామని అనే కమ్యూనిస్టు వ్యతిరేకులే, నిజంగా అంతర్యుద్ధ కార్యక్రమాన్ని సాగించుతున్నారు. కమ్యూనిస్టుపార్టీని దెబ్బగొట్టడానికి ఏ నీచపు పని అయినా చేస్తున్నారు. కమ్యూనిస్టులు కూలీలను రైతుల మీద ఎక్కిస్తున్నారని తాము చెప్పుతూ కూలీరైతులమధ్య తగాదాలను వీరే రెచ్చగొడుతున్నారు. మరొకచోట కులతత్వాలను రెచ్చగొడుతున్నారు. గ్రామాల్లో రైతును ధాన్యం విడుదల చేయవద్దనీ, ఎక్కువ ధరలు కోరమనీ చెబుతారు, పట్టణాలలోను, కరువు ప్రాంతాలలోను, ఎక్కువ రేషను కోరమనీ, ధరలు తగ్గించమని ప్రచారం చేస్తున్నారు. అసలు అంతర్యుద్ధాన్ని నిజంగా రెచ్చగొట్టేది వీరే.

## ముగింపు

పై జెప్పబడిన వాటినేగాక, ఇంక ఎన్నో అబద్ధాలను కమ్యూనిస్టు వ్యతిరేకులు ప్రచారం చేస్తున్నారు; వాటన్నిటికీ సమాధానం వ్రాయాలంటే భారతమంత అవుతుంది. పైన బట్టబయలు చేయబడిన అబద్ధాలను చదివితే, మిగతా అబద్ధాలపసగూడ అంతేనని తెలిసిపోతుంది.

వీరు కమ్యూనిస్టులమీద అబద్ధప్రచారానికి ఎందుకు పూనుకున్నారు? 1942 ఆగస్టునుండీ వీరు సాగించిన చర్యలవల్ల ప్రజా వ్యతిరేకులుగా తయారయ్యారు. జపాను మన పవిత్ర భారతభూమిపై దూకడానికి సిద్ధంగాఉన్న సమయంలో, 1942 ఆగస్టు ఘటనలతర్వాత జపాను మనదేశంమీదికి దాడిచేస్తేనేగాని, మనం స్వాతంత్ర్యం సంపాదించలేమని దేశభక్తులను మోసపుచ్చి, దేశవిధ్వంస కార్యాలకు రెచ్చగొట్టి, జపానుదాడికిమార్గం సుగమంచేయ యత్నించిందివీరే. 1943లో దేశమంతా ధాన్యంధరలు విపరీతంగా పెరిగిపోయి ఆహారకరువు తీవ్రమయి ప్రజలకు ధాన్యం దొరకడం కష్టముగాఉన్నరోజుల్లో, బెంగాలులో లక్షలాదిజనం చస్తున్నరోజుల్లో, కరువు తీవ్రమయితేనేగాని విప్లవంరాదని దేశసేవకులలో ప్రచారంచేసినది ఈ విషపురుగులే; ఆహారసమస్యను పరిష్కరించబూనుకొన్న కమ్యూనిస్టులను ఎగతాళిచేసి, ఆకలిగొన్న ప్రజలను దోపిడీలకు పురిగొల్పిన పెద్దమనుష్యులు వీరే!

1943 జనవరిలో గాంధీజీ నిరసనవ్రతం బూనినప్పుడు ‘కమ్యూనిస్టులు’ దేశసేవకులు, గాంధీజీ విడుదలకు ఆందోళనచేస్తుంటే, "గాంధీజీ, అజాదు, నెహ్రూ మొదలైనవారు జైళ్ళబయట ఉంటే భారతదేశాన్ని ప్రపంచం మరచిపోతుంది." అనే తమ నాయకుడైన జయప్రకాశనారాయణగారి సుభాషితాన్ని ప్రచారంచేస్తూ, ప్రజలను, దేశభక్తులను అరాచకచర్యలకు రెచ్చగొట్ట ప్రయత్నించింది వీరే. గాంధీజీ, రాజాజీ సూచనలు అంగీకరించి జిన్నాసాహెబుతో రాజీకి పూనుకొన్న

"కాబట్టి. నేటి పోరాటంయొక్క ప్రధానకార్యక్రమాన్ని యిదివరకే కాంగ్రెసు నాయకత్వంలో ఒకమువా అంగీకరించింది.

"ఈ పోరాటాన్ని పరిశీలించేటప్పుడు ముఖ్యంగా మనం గమనించ వలసిన విషయాలు: దీని స్వభావమేమిటి? దీని నినాదాలు, ఎత్తుగడలు ఏమిటి? దీని ముఖ్యమైన యెత్తుగడ ఏమంటే, రాకపోక మార్గాలను, రహదారులను, ఉత్పత్తిని, స్తంభింపజేయడం. ఈవిధంగాజేస్తే, ప్రభుత్వాన్ని గట్టిదెబ్బతీసి, ప్రజాప్రతినిధులతో రాజీపడటానికి దిగివచ్చేటట్లు చేస్తామని వారి ఆశ."

పైన రామకుమారవర్మ వ్రాసినదానిలో నైతేనేమి, జమీనురైతు వ్యాఖ్యానంలో నైతేనేమి, కమ్యూనిస్టులమీద రెండునిందలు వేయబడినవి.

(1) "కమ్యూనిస్టులు ఒకచోట అగస్టుఅల్లర్లకు, కాంగ్రెసుకు, కాంగ్రెసు నాయకులకు, సంబంధమున్నదనీ, మరొకచోట లేదనీ, వ్రాస్తున్నారు."

(2) "గాంధీజీ, రాజేంద్రప్రసాదు, వల్లభాయిపటేలు ప్రభృతులు జపాన్ ఏజంట్లు అని కమ్యూనిస్టులు ప్రచారం చేశారు."

మొదటిదాన్నిగూర్చి ముందుగా ఆలోచించుదాం. వర్మ ప్రభృతులు జమీను రైతు 1942 అగస్టు ఘటనలు కాంగ్రెసుచే ఆరంభించబడిన ఉద్యమమని ప్రచారం చేస్తూ, యువకులను మోసపుచ్చి, అరాజకచర్యలకు ప్రోత్సహించారు. 1943 ఫిబ్రవరిలో గాంధీజీ-వైస్రాయి ఉత్తరప్రత్యుత్తరాలు ప్రచురించబడినప్పుడు 1942 అగస్టులో కాంగ్రెసు ఉద్యమం ఆరంభించలేదనీ. నాయకుల అరెస్టుతో ప్రజలు ఉద్రేకంతో ప్రారంభించిన చర్యలేననీ, స్పష్టమయింది. గాంధీజీ ఆవిధంగా ప్రకటించడంద్వారా స్వాతంత్ర్యోద్యమానికి ద్రోహంచేశాడని ఆంధ్రదేశంలో వర్మ వగైరాలు మొదట ప్రచారం చేశారు. నిజం తెలుసుకున్న కాంగ్రెసువాదులు వీరి ఈ ప్రచారాన్ని అసహ్యించుకొంటూంటే, వారినుండి దూరమవుతామని భయపడి, "గాంధీజీ అగస్టుఘటనలను కాంగ్రెసు ఆరంభించలేదని చెప్పినా, అరాజక చర్యలను ఖండించలేదుగదా?" అని ప్లేటుమార్చారు.

గాంధీజీ విడుదల అనంతరం "న్యూసు క్రానికల్" విలేఖరి గెల్డరుతో మాట్లాడుతూ, తన అరెస్టుతో తనకు ఉద్యమం ఆరంభించడానికి కాంగ్రెసుఇచ్చిన అధికారం అంతమయిపోయిందనీ, 1942 1944 కాదనీ, ఇక యుద్ధకాలంలో సత్యాగ్రహోద్యమం ఆరంభించబడదనీ, గాంధీజీ అన్నాడు. అప్పుడు జమీను రైతు 14-7-44 సంచిక సంపాదకీయంలో, "క్రిప్సు ప్రతిపాదనలకు, గాంధీజీ సూచనలకు భేదంలేదనీ, ఇలాగేఅయితే ఆగష్టు ఘటనలలోచేసిన త్యాగం వృధా అయింది" అనీ, గాంధిజీని నిందించింది.



"ప్రతిష్టంభనా పరిష్కారమున కంటూ, యీనాడు గాంధీజీ చేసిన సూచనలు అలనాటి క్రిప్సు ప్రతిపాదనల అవతారమేగాని, అన్యంగాదనవలసియే వుంది.

"ఆనాడు క్రిప్సు దేశరక్షణపై భారతీయులకు అధికారంయివ్వనంటే, గాంధీజీ యీనాడు "అది మీరే వుంచుకోండి" అని దిగజారాడు.

"సివిలియన్ అధికారం ఆనాడే క్రిప్సు యిస్తానంటే, ఈనాడు అది పుచ్చుకుంటానికి సంసిద్ధులం అంటాడు గాంధీజీ.

"ఇందులకా వేలు, లక్షలుగా ప్రజలు త్యాగాలు చేసింది? ప్రాణాలు బలియిచ్చింది?

ఇందులకే యుగుచో—

"రెండు సంవత్సరాలుగా స్వాతంత్ర్యపిపాసులైన ప్రజానీకం త్యాగంచేయవలసిన అవసరమేలేదే? క్రిప్సు సూచనలలోనే ఇదంతా వుండెనే?

"పరిస్థితులు, వాతావరణం మారినమాట నెవ్వరూకాదనలేరు: ఎంతమారినా "స్వాతంత్ర్యరూపం" మారజాలదు అని గుర్తించనోల్లక, ఏసూచనలైతే రెండు సంవత్సరాలక్రితం కాంగ్రెసు తృణీకరించిందో, అంతకన్న అధ్వాన్నమయిన సూచన గాంధీజీ చేయటం, అవి గాంధీజీ సూచనలేఅయినా - ప్రజలు ఆమోదించజాలరు." అంటూ గాంధీజీని నిందించింది.

ఈసంపాదకీయాన్ని చూచి అదివరకుజమీనురైతుప్రచారంతో మోసపోయిన కొందరు జమీన్‌రైతు పత్రికను అవతల పారవేశారు. అప్పుడు బుద్ధితెచ్చుకొని, గాంధీజీ గెల్డరుతో రాజకీయ ప్రతిష్టంభన పూర్తిగా అంతం చేయడానికి చేసిన సూచనలకు వ్యతిరేకంగా వ్రాయడం మానివేసింది. ముస్లింలీగు, కమ్యూనిస్టులమీద తన దుష్ప్రచారాన్ని కేంద్రీకరించింది.

తరువాత 25-8-44 వ తేదీన వర్మ వ్యాసానికి వ్యాఖ్యానం వ్రాస్తూ, జమీను రైతు పత్రిక "విధ్వంసక చర్యలను వారి బృందం వారే (గాంధీజీ, పటేలు వగైరా) జరిపించారని దుష్ప్రచారం చేశారు. కమ్యూనిస్టులు ఎంతకు తెగబడ్డారో దీనివల్ల తెలుస్తుంది."అని వ్రాసింది.దీనితర్వాతనే 1-12-44 జమీన్‌రైతులో, అగస్టు ఘటనలను 'రాజకీయ అల్లర్లు' అని అన్నారని కమ్యూనిస్టులను దేశద్రోహులంటూ, 'లోకాభిరామాయణం'లో నిందించింది. అవసరం

వచ్చినట్లల్లా ప్లేటు మార్చడంలో జమీనురైతు నిర్వాహకుల ఉద్దేశ్యమేమిటి? ప్రజలకు జ్ఞాపకశక్తి లేదనుకుంటారా?

పైవిధంగా జమీనురైతు నేటికీ ఆగస్టుఉద్యమం కాంగ్రెసుచే ఆరంభింపబడిన ఉద్యమమేనని, ఒకప్పుడు ప్రత్యక్షంగాను, మరొక్కప్పుడు పరోక్షంగాను వ్రాస్తూ ఉంటే, వర్మ వగైరాలు ఇప్పుడు ఏమి ప్రచారం చేస్తున్నారో చూడండి: గాంధీజీ ఉత్తరాలతర్వాత, వైస్రాయికి కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అజాద్ వ్రాసిన ఉత్తరం తర్వాత, కిషోరీలాల్ మష్రూవాలా స్టేటుమెంటు తర్వాత, ఆగస్టుఘటనలు కాంగ్రెసు ఆరంభించిన ఉద్యమమని సమర్ధించలేక, చాటుగా 'గాంధీజీమాత్రం రాజకీయవేత్త గదా? మొదట ఉద్యమాన్ని ఆరంభించాడు. అది విఫలమయింది. ఇక వెనుకకుపోవడానికి మార్గం ఆలోచిస్తున్నాడు. అందుచే ఉద్యమం తానారంభించలేదని అనాలిని వచ్చింది' అని అంటున్నారు. మరొకవైపున 'కమ్యూనిస్టులు బహిరంగంగా కాంగ్రెసు నాయకత్వం ఆగస్టుఉద్యమం ఆరంభించలేదని పత్రికలలో వ్రాస్తూ, పార్టీసభ్యుల కిచ్చే రిపోర్టులలో ఆరంభించారని అంటున్నారు చూచారా?' అని వ్రాశారు. ఆగస్టు ఘటనలలో తమ పాత్రను సమర్థించుకో జూస్తున్నారు.

## మేము ఏమిచెపుతూ వచ్చాం ?

1942 ఆగస్టు 9 న నాయకులు అరెస్టుకాకపూర్వం అఖిలభారత కాంగ్రెసు కమిటీచేసిన తీర్మానంలో పోరాటానికి సంబంధించిన భాగం ఏమంటే ;

"కాబట్టి తమ జన్మహక్కైన భారతస్వాతంత్ర్యాన్ని సాధించడానికి అహింసావిధానంపై దేశవ్యాపితమైన, బాహుళ్యమైన ప్రజాపోరాటం ప్రారంభించుటకు యీకమిటీ తీర్మానించుచున్నది. గతించిన 22 సంవత్సరాల్లో శాంతియుత పోరాటాలద్వారా సాధించిన అహింసాశక్తిని యావత్తు భారతీయులు వినియోగించడానికి కిప్పుడవకాశం కలుగుతుంది. ఈ అహింసాయుతపోరాటం తప్పనిసరిగా గాంధీజీ నాయకత్వంక్రిందనేసాగాలి. అందుచే నాయకత్వాన్ని స్వీకరించి భారతజాతిని నడపవలసినదిగా యీ సభవారు గాంధీజీని కోరుతున్నారు"

పైదానివల్ల అఖిలభారత కాంగ్రెసుకమిటీ ఉద్యమాన్ని ఆరంభించలేదనీ, అందుకు గాంధీజీని సర్వాధికారిగా నియమించిందనీ, ఉద్యమం అహింసమీదనే ఆధారపడి ఉండాలనీ, నాయకులు అరెస్టుఅయ్యే పరిస్థితులలో ఏమిచేయాలనేది చెప్పలేదనీ, స్పష్టమవుతోంది.

గాంధీజీ ఈ తీర్మానంమీద అఖిలభారత కాంగ్రెసుకమిటీ సమావేశంలో మాట్లాడుతూ, "ఉద్యమం వెంటనే ప్రారంభంగాదు. నాచేతుల్లో మీరు కొన్ని అధికారాలు ఉంచారు. నేనుమొట్టమొదట చేయదలుసుకున్న దేమంటే, వైస్రాయిని కలుసుకొని కాంగ్రెసుకోర్కెను అంగీకరించమనికోరడం. ఇది రెండులేక మూడు వారాలు పట్టవచ్చును. ఈలోగా మీరు ఏమిచెయ్యాలి? మన రాట్నము ఉందనే



ఉంది" అంటూ గాంధీజీ ఉద్యమాన్ని ఆరంభించాడనే టాటెన్‌హాం ఆరోపణకు సమాధానంగా, గాంధీజీ పైదానిని వ్రాస్తూ టాటెన్‌హామును సవాలుచేశాడు.

ఆగస్టు 9 న కాంగ్రెసు నాయకులు అరెస్టుఅయిన తర్వాత, కాంగ్రెసు సోషలిస్టు నాయకులు అచ్యుత్‌పట్వర్ధన్, రామమనోహరలోహియా అఖిలభారత కాంగ్రెసుకమిటీ డైరెక్టీవు పేరుతో, 'అఖిలభారత కాంగ్రెసుకమిటీ పోరాటాన్ని ఆరంభించమన్న'దని ప్రకటించారు. ఆగస్టు 9 న కాంగ్రెసు నాయకుల అరెస్టు అయినతర్వాత కొన్నిగంటలకే కామ్రేడ్ జోషీ, కాంగ్రెసు ఉద్యమాన్ని ఆరంభించలేదనీ, ప్రభుత్వం నాయకులను అరెస్టుచేయడంతోనే ఈ అల్లర్లు ఆరంభమయినవనీ, ప్రెసు స్టేటుమెంటు ఇచ్చాడు.

"దురహంకారులైన సామ్రాజ్యవాదులు మొదట దెబ్బతీశారు. కాంగ్రెస్ రాయబారాలు సాగిద్దామని తయారుగావుంది. నిరంకుశాధికారవర్గం దీనికిచ్చిన జవాబేమిటి? రాయబారాలు జరపడానికిబదులు జాతీయ నాయకులందరినీ అరెస్టుగావించి, పరిస్థితుల నధ్వాన్నం చేసింది. ప్రజలను రెచ్చగొట్టింది ప్రభుత్వం. అరాజకశక్తులు విచ్చలవిడిగా ప్రబలేటట్లు చేసింది. అంధత్వంలో కన్నుమిన్నుగానక కాంగ్రెసుకు, దేశానికి వ్యతిరేకంగా ప్రతికూలశక్తులను సమీకరించి, ఒక రంగంగా తయారుచేయాలని ప్రభుత్వం ప్రయత్నించింది.

"ప్రభుత్వం అనుసరించే మార్గంవల్ల మన ప్రియమాతృభూమికి యెంతో చేటువాటిల్లుతుంది. క్రూర నిరంకుశ విధానమూలంగా దేశంలో వాటంతటవే కొట్లాటలు లేస్తాయి. మన జాతీయవాంఛను కాళ్ళక్రింద మట్టగించడంచేత దేశభక్తియుతమైన బ్రిటిషు ప్రతికూలభావాలు ఫాసిస్టు అనుకూలభావాలుగా మారుతాయి. ప్రజల్లో నిస్పృహ, నిరాశ బయల్దేరతాయి: దేశరక్షణపేరుతో ప్రభుత్వం దేశరక్షణకు పునాదులైన ప్రజలను, ప్రజాఐక్యతను, దేశభక్తినీ రూపుమాపాలని యత్నిస్తున్నది. ప్రభుత్వం అవలంబించే విధానఫలితంగా భారతదేశంగూడా మరొకబర్మా కాగలదన్న మాట.

"కమ్యూనిస్టులమైన మేము వర్కింగ్‌కమిటీ సూచించిన పోరాటమార్గం నిజమైన జాతీయ పోరాటమార్గంకాదనీ, అది ఆత్మవినాశనానికే దారితీస్తుందనీ, దృఢంగా నమ్ముతున్నాం. అయినా అఖిలభారత కాంగ్రెసు సంఘంయొక్క నిర్ణయంప్రకారం, జాతీయనాయకులు చివరనిమిషంవరకు సమాధానంకొరకు పాటుపడదామని ఆదుర్దా ప్రకటించారు. దురహంకారపూరితమైన ప్రభుత్వమే సంక్షోభానికి దారితీసింది.

"కమ్యూనిస్టులమైన మేము శక్తివంచనలేకుండా ప్రభుత్వం తన విధానాన్ని ఉపసంహరించుకోడానికి ప్రభుత్వంపైన ఒత్తిడిచేస్తాం. బేషరతుగా నాయకులను విడుదలచేయమని కోరుటకు, జాతీయప్రభుత్వ స్థాపనకు, భారత స్వాతంత్ర్యానికై కాంగ్రెసుతో ప్రభుత్వం రాయబారాలుజరుప